1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం 3 జులై 2023




మధ్యాహ్న భోజనం కార్మికుల జీతాలు పెంచాలి

నవతెలంగాణ కొండపాక

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 2022 బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించారు. వెంటనే అమలు జరపాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి డిమాండ్ చేశారు. ఆదివారం మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం దుద్దెడ పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా దాసరి కళావతి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వేతనాలు ప్రకటించినప్పటి నుండి ఏరియస్‌తో కలిపి జీవో నెంబర్ 8 ప్రకారం జీతం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పజెప్పే ఆలోచనలను విరమించుకొని, కార్మికులతో వండించాలని డిమాండ్ చేశారు. 2022 మార్చి 15న అసెంబ్లీలో మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.2 వేలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించి గాలికొదిలేశారు. ముఖ్యమంత్రి మాట తప్పడంతో అనేక పోరాటాలు చేసిన ఫలితంగా 2023 ఫిబ్రవరి 3న జీవో నెంబర్ 8 విడుదల చేయడం జరిగిందన్నారు. నేటికీ పెంచిన వేతనం ఏరియర్స్ ఇవ్వడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని మండిపడ్డారు. వెంటనే అమలు చేయాలని కోరారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించి, అవసరమైన గ్యాస్‌ను సబ్సిడీ ద్వారా అందించాలన్నారు. అక్రమ తొలగింపులు, రాజకీయ వేధింపులు అరికట్టాలన్నారు. కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ ఇవ్వాలన్నారు. జులై 10, 11, 12 తేదీలలో టోకెన్ సమ్మె నిర్వహించాలని కోరారు. 13 వరకు ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని ప్రభుత్వానికి హెచ్చరించారు. కార్యక్రమంలో ముక్కెర బాల్ నరసయ్య బైరెడ్డి ఇలా రెడ్డి నీల కొమ్ము పద్మ గజ్వేల్ లక్ష్మి గుర్రాల కవిత ఎల్ల గారి వనిత దయ్యాల రేణుక పెద్ద సాయి గారి పుష్ప మల్లోజి భూలక్ష్మి వేముల యాదవ జంజరపు రాజవ్వ ఎల్లవా రాచకొండ కళ గైని అరుణ జాలిగామ మల్లవ ఎర్రబోయిన మల్లవ్వ నేల తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేట్ దోపిడీ



కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజుల పేరిట నిలువు దోపిడీకి పాల్పడుతున్నాయి. అనుమతుల్లేకున్నా అధిక ఫీజులు దండుకుంటున్నాయి. ఇంటర్నేషనల్, సీబీఎస్ పేర్లతో ప్రచారం చేస్తూ తల్లిదండ్రులు, విద్యార్థుల్ని ఆకర్షిస్తున్నాయి. డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేషన్ కమిటీ ఉనికి ప్రశ్నార్థకమైంది. ఒక స్కూల్‌కు అనుమతులు పొంది అనేక బ్రాంచీలు నడుపుతున్నారు. అనుమతి 7వ తరగతి వరకే కానీ..! నడిపేది పదో తరగతి స్కూల్స్. ఇంత జరుగుతున్నా ప్రయివేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ, అనుమతులు, అదనపు తరగతుల నిర్వాహణ విషయంలో తమకేమీ పట్టదన్నట్టుగా జిల్లా విద్యా శాఖ వ్యవహరిస్తోంది. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

- ఎల్‌కేజీకి లక్ష.. టెన్త్‌కు రూ.5 లక్షల ఫీజు
- ఇంటర్నేషనల్.. సీబీఎస్ పేర ప్రచారం
- ఒక అనుమతితో అనేక బ్రాంచీల నిర్వహణ
- తమకేమీ పట్టనట్టు విద్యా శాఖ

నవతెలంగాణ-మెదక్‌ప్రాంతీయ ప్రతినిధి

అక్షర జ్ఞానం అభివృద్ధికి సోపానం. విద్యనందించడం అనేది సామాజిక బాధ్యతగా ఉండాలి. ఇవేవీ కార్పొరేట్ విద్యా సంస్థలకు పట్టట్లేదు. విద్యను వ్యాపారం చేశారు. నిబంధనల్ని తుంగలోతొక్కి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ స్కూల్స్‌లో చదివితే తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆశపడుతున్న తల్లిదండ్రుల ఆశల్ని ఆసరాగా చేసుకుంటున్న ప్రయివేట్ విద్యా సంస్థలు దోపిడీకి పాల్పడుతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ కుప్పలు తెప్పలుగా వెలుస్తున్నాయి. సీబీఎస్ పేరుతో అనుమతుల్లేకున్నా అడ్మిషన్లు తీసుకుంటూ స్కూల్స్ నడుపుతున్నారు. సంగారెడ్డి, పటాన్‌చెరు, సిద్దిపేట, మెదక్ వంటి ముఖ్యమైన పట్టణాలతో పాటు మున్సిపల్ కేంద్రాల్లో ఇంటర్నేషనల్ స్కూల్స్ వెలుస్తున్నాయి.

అనుమతుల్లేవ్.. అయినా స్కూళ్ల నిర్వాహణ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 500కు పైగానే ప్రయివేట్ స్కూల్స్ ఉన్నాయి. ఇందులో స్థానిక స్కూల్స్‌తో పాటు కార్పొరేట్ ఇంటన్నేషనల్ పేరుతో నడిచేవి కూడా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా పెద్ద పెద్ద స్కూల్స్ వెలుస్తున్నాయి. కొన్ని స్కూళ్లను పరిశీలిస్తే.. సంయుక్త ఇంటన్నేషనల్ స్కూల్‌ను రాష్ట్ర మంత్రి ఇటీవలే ప్రారంభించారు. సీబీఎస్ పేరిట వెలిసిన ఆ స్కూల్స్‌కు ఇంకా అనుమతిరాలేదు. అయినా వేసవి నుంచే అడ్మిషన్లు తీసుకుంటున్నారు. మల్కాపూర్ చైరస్తాలో వెలసని ఈ స్కూల్స్‌లో ఫీజుల పట్టిక చదివితేనే గుబులు పుడుతుంది. టెన్త్‌కు ఏడు లక్షలు, ఎల్‌కేజీ ఒకటో తరగతికైతే లక్ష పైనే ఫీజులున్నాయి. స్కూల్‌కు అనుమతి లేదు పైగా హాస్టల్ కూడా నడుపుతున్నారు. సైనాఫ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు కూడా అనుమతుల్లేవు. ఇందులో కూడా ఫీజులు లక్షల్లోనే ఉన్నాయి. కృష్ణవేణి స్కూల్‌ను సదాశివపేట, జహీరాబాద్, జోగిపేట, నారాయణఖేడ్, సంగారెడ్డి, పటాన్‌చెరు, శాంతినగర్‌లో నడుపుతున్నారు. పటాన్‌చెరులో ఉన్న అనుమతితోనే శాంతినగర్‌లో అనుమతిలేకుండానే నడుపుతున్నారు. జోగిపేట, నారాయణఖేడ్‌లో 8వ తరగతి వరకే అనుమతి ఉంది. కానీ..! 9, 10వ తరగతిలో కూడా అడ్మిషన్లు తీసుకుని స్కూల్ నడుపుతున్నారు. వేరే స్కూల్ పేరిట పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు రాయిస్తున్నారు. రాహుస్ స్కూల్‌కు అనుమతుల్లేకున్నా సదాశివపేటలో నడుపుతున్నారు. ఢిల్లీ పబ్లిక్ సెకండరీ స్కూల్ సదాశివపేట, సంగారెడ్డిలో నడుపుతున్నారు. రాష్ట్ర సెలబస్‌కు మాత్రమే అనుమతి ఉంది. అనుమతి లేకపోయినా సీబీఎస్ స్కూల్ నడుపుతున్నారు. ఒకటో తరగతికి రూ.45 వేల ఫీజు తీసుకుంటున్నారు. ఫయనీర్ స్కూల్‌లో స్టేట్ సెలబస్ నుంచి సీబీఎస్‌కు మార్పించారు. ఇప్పటికీ అనుమతిరాకపోయినా నడుపుతునే ఉన్నారు. నారాయణ, సంఘమిత్రి పేరిట సీబీఎస్ స్కూల్స్‌ను ఈ సారి ప్రారంభించారు. అనుమతి రాదని తెలిసి కూడా మొదటి సంవత్సరంలోనే సీబీఎస్ నడుపుతున్నారు. అంకుర నెక్సెస్ స్కూల్‌కు అనుమతి లేకపోయినా నడుపుతున్నారు. ఈతస్కిళా సీబీఎస్ పేరిట గతేడాది ప్రారంభించారు. 7వ తరగతి వరకే అనుమతుంది. పదో తరగతి అనుమతి కోసం దరఖాస్తు చేసినా ఇంక రాలేదు. అయినా నడుపుతున్నారు. గౌతమ్ మోడల్ స్కూల్ బీరంగూడలో ట్రావెల్స్ బస్సులు పెట్టి పిల్లల్ని తరలిస్తున్నారు. వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్ పేరిట కొందరు స్కూల్స్ నడుపుతున్నారు. సంగారెడ్డి, పటాన్‌చెరు, బీరంగూడలో బ్రాంచీలు పెట్టి స్కూల్ నడుపుతున్నారు. ఇలా పదుల సంఖ్యలో ఇంటర్నేషనల్ స్కూల్ పేరిట నడుపుతున్నా ఎవరూ పట్టించుకునే పరిస్థితిలేదు. మెదక్‌లో గీత, సిద్దార్థ ఇతర స్కూల్స్ అనేక బ్రాంచీలు పెట్టి నడుపుతున్నారు. వందలాది మంది విద్యార్థుల్ని పదుల సంఖ్యలో బస్సులు పెట్టి తరలిస్తున్నారు. అనుమతుల్లేకపోయినా హాస్టల్స్ నడుపుతున్నారు. నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేటలో కూడా ప్రయివేట్ స్కూల్స్‌ను ఇష్టానుసారంగా నడుపుతున్నారు. సిద్దిపేట జిల్లాలో కూడా ఢిల్లీ పబ్లిక్ సెకండరీ స్కూల్‌ను ఈ సారి ప్రారంభించారు. ఇంకా అనుమతిరాలేదు. అయినా ఒకటో తరగతికే లక్ష రూపాయల ఫీజు వసూలు చేస్తున్నారు. నెరిడియం, శ్రీ చైతన్య, నారాయణ ఇతర స్కూల్స్ కూడా సీబీఎస్ పేరిట నడుపుతున్నారు. రూ.50 నుంచి 80 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు.



నిబంధనలు భేఖాతరు

ఫీజుల నియంత్రణ, స్కూళ్ల నిర్వాహణ, హాస్టల్స్, బస్సులకు సంబంధించి అనేక నిబంధనలున్నాయి. 2010 తర్వాత ప్రతి పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ అసోషియేషన్ ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రుల్ని భాగస్వామ్యంతో ఫీజుల్ని నియంత్రించాల్సి ఉంది. ఇది ఉమ్మడి జిల్లాలో ఎక్కడా అమలుకావడంలేదు. డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేషన్ కమిటీ ఉనికే ప్రశ్నార్థకమైంది. ప్రతి స్కూల్లో అడ్మిషన్ ఫీజు రూ.100, రిజిస్ట్రేషన్ ఫీజు రూ.500, రిఫండబుల్ కాషన్ డిపాజిట్‌గా రూ.5 వేలకు మించకూడదని చట్టం ఉన్నా అడ్మిషన్ ఫీజు రూ.10 వేలు, రిజిస్ట్రేషన్ ఫీజు రూ.వెయ్యి రూపాయలు వసూలు చేస్తున్నారు. జీవో ఎంఎస్ 246 ప్రకారం ప్రయివేట్ పాఠశాల నిర్వాహణలో సమాజాన్ని భాగస్వామ్యం చేయాలని ఉన్నా ఎక్కడా అమలుకావడంలేదు. 2013 తర్వాత స్కూల్స్ బోర్డులపై ఈ టెక్నో, ఐఐటీ, ఒలింపియాడ్స్, కాన్సెప్ట్ వంటి పేర్లు పెట్టకూడదని ఉన్నా వాటిని పెట్టుకుంటున్నారు. అనుమతుల్లేకపోయినా స్కూల్స్ నడుపుతున్నా అధిక ఫీజులు వసూలు చేస్తున్నా జిల్లా విద్యా శాఖ అధికారులు తమకు పట్టనట్లుగా ఉంటున్నారు. అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పడం తప్ప వాటిని పర్యవేక్షించే పరిస్థితిలేదు.

అనుమతుల్లేని స్కూల్స్‌ను మూసేయాలి



అనుమతుల్లేకుండా నడుపుతున్న కార్పొరేట్ స్కూల్స్‌ను మూసేయాలి. జిల్లా వ్యాప్తంగా ఇంటర్నేషనల్, సీబీఎస్ పేరిట స్కూల్స్ వెలుస్తున్నాయి. వేటికి కూడా అనుమతుల్లేవు. కొన్ని తరగతులకే అనుమతులన్నా పై తరగతుల్ని నడుపుతున్నారు. ఫీజుల్ని అరికట్టే నాధుడే లేరు. జిల్లా విద్యా శాఖ ప్రయివేట్ స్కూల్స్‌పై చర్యలు తీసుకోవడంలేదు. తమకేమీ తెల్వదని తప్పించుకుంటున్నారు. ఇప్పటికే అధికారులకు పిర్యాదు చేశాం. ఆందోళనలు చేశాం. సదాశివపేటలో అనుమతుల్లేకుండా నడుస్తున్న రాహుస్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డీఈఓకు పిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదు.

– రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

నేటి ధర్నాను జయప్రదం చేయండి

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

ఇండ్ల స్థలాల కోసం ఈ నెల 3న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలోని వివిధ కాలనీల్లో ప్రజల సమస్యలు తెలుసుకున్నట్లు తెలిపారు. సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాలీచాలని వేతనాలతో సొంత ఇంటి కల కలగానే మిగులుతున్నదని, అలాంటి పేదవారికి ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయాలని, సొంత ఇంటి స్థలం ఉన్న వారికీ రూ.లక్షలు అందించాలని, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదవాడి సొంత ఇంటి కలను తీర్చాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కొండం సంజు, బాలమణి, ఉమా, లక్ష్మి,భరత్, నవీన్ తదితరులు పాల్గున్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్



కుటుంబ కలహాలు, అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ మనస్థాపం చెంది సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్ పల్లి గ్రామానికి చెందిన నజీర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. త్రీటౌన్ సీఐ భాను ప్రకాష్ తెలిపిన వివరాల ప్రకారం... ఆ గ్రామానికి చెందిన నజీర్ కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. తమకున్న స్థలం విషయమై కుటుంబ సభ్యులతో తగాదా పడ్డాడు. రెండు విషయాలతో మనస్థాపానికి గురై సూసైడ్ నోటు రాసి నజీర్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. నజీర్ దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డికి వ్యక్తిగత సహాయకులుగా కొంతకాలం పనిచేశారు. తన భర్త మృతిపై అనుమానం ఉన్నాయని పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని మృతుని భార్య ఫిర్యాదులో పేర్కొందని పోలీసులు తెలిపారు.

ఆలయ భూముల్లో అక్రమ తవ్వకాలు నిలిపివేయాలి: సీపీఐ(ఎం)

నవ తెలంగాణ కొమురవెల్లి

ఆలయ భూముల్లో అక్రమ తవ్వకాలు నిలిపివేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. ఆలయ ఈవో, చైర్మన్ కనుసన్నల్లోనే మల్లన్న భూముల్లో అక్రమ తవ్వకాలు జరుపుతున్నారని ఆరోపించారు. ఆదివారం సీపీఐ(ఎం) నాయకులతో కలిసి అక్రమ తవ్వకాలు జరుపుతున్న ఆలయ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న భూములను కాపాడాల్సిన ఆలయ ఈవో, పాలకమండలి చైర్మన్ కలిసి ఆలయ భూముల్లో విలువైన మట్టిని రోడ్డు కాంట్రాక్టర్‌ను తవ్వుకోమని పరోక్షంగా లబ్ధి పొందుతున్నారని అన్నారు. గతంలో గ్రామ అవసరాలకు ఆలయ భూములు మట్టి తవ్వకాలు జరిపితే హడావుడి చేసి కేసులు పెట్టించిన ఆలయ ఈవో ప్రస్తుతం పట్టించుకోకపోవడంతో విషయం అర్థమవుతుందని తెలిపారు. ఆలయ అవసరాలకు ఉపయోగపడే దాసారం గుట్టను రూ.6 కోట్లకు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తే నోరు మెదపని ఆలయ ఈవో పాలకమండలి చైర్మన్ గుట్టపై ఓ మంత్రి నిర్మించే రూ.50 లక్షల విలువ చేసే ప్రైవేట్ గెస్ట్ హౌస్‌కు రూ.6 కోట్లతో రోడ్డు నిర్మాణం చేపట్టడం వారి అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. ఓ ఆలయ డైరెక్టర్‌ను మట్టి కాంట్రాక్టర్ అవతారం ఎత్తిచ్చి ఆలయ సంపదను ముగ్గురు కలిసి దోచుకుంటున్నారని ఆరోపించారు. ఆలయ సంపదను అక్రమంగా దోచుకుంటున్న మిగతా డైరెక్టర్లు ప్రశ్నించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. వెంటనే అక్రమ మట్టి తవ్వకాలు ఆపకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, సనాది భాస్కర్, నాయకులు మేకల కృపాకర్, సార్ల యాదయ్య, ఆరుట్ల దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

పౌల్ట్రీ ఫారాలకు అక్రమంగా విద్యుత్ సరఫరా




నవతెలంగాణ హత్నూర

ఆర్థిక ఇబ్బందులతో కరెంటు బిల్లులు చెల్లించలేని పేదలపై ఎలాంటి కనికరం లేకుండా వారి ఇళ్లల్లో కరెంట్ కట్ చేయడం, సర్వీసును తొలగించడం, అదనపు రుసుం వసూలు చేయడం లాంటి కట్టుదిట్టమైన చర్యలతో బిల్లులు వసూలు చేస్తున్న అధికారులు కంపెనీలకు మాత్రం కరెంటును దారాదత్తం చేస్తున్నారనే ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. తాజాగా హత్నూర మండలంలోని శేర్‌ఖాన్‌పల్లి గ్రామ శివారులో గల పౌల్ట్రీ ఫారాలకు గ్రామంలో నుంచి అక్రమంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామంలో విద్యుత్ వీధి దీపాల కోసం ఏర్పాటు చేసిన సింగిల్ ఫేజ్ ట్రాన్స్ ఫార్మర్ నుంచి పౌల్ట్రీ ఫారాలకు అక్రమంగా విద్యుత్ సరఫరా చేస్తున్నా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫారాలకు విద్యుత్ సరఫరా చేయడం వల్ల ట్రాన్స్ ఫార్మర్ ట్రిప్పై గ్రామంలో అంధకారం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ ఉన్నతాధికారులు పౌల్ట్రీ యాజమాన్యంతో కుమ్మక్కై గ్రామాన్ని చీకటిమయం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని, తేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో హెచ్ఎం మృతి

నవతెలంగాణ-చేర్యాల



రోడ్డు ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చేర్యాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామానికి చెందిన వేముల దుర్గయ్య (50) చేర్యాల మండల కేంద్రంలోని బీడీ కాలనీలో స్థిరపడి నాగపురి గ్రామం జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం సాయంత్రం స్కూటీపై బస్టాండ్ వైపు వెళుతుండగా పాత బస్టాండ్ వద్ద లారీ ఢీకొట్టి కిందపడ్డాడు. తల మీదుగా లారీ టైర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ డ్రైవర్ పరారీ కావడంతో అతన్ని డిసిసిబి బ్యాంకు వద్ద పట్టుకొని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు పెట్టారు. మృతునికి భార్య, కుమారుడు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు.

బాల్యంపై పెనుభారం

- ఏటా పెరుగుతున్న పుస్తకాల సంఖ్య
- చిన్నారులపై ఆరోగ్య ముద్ర
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



నవతెలంగాణ జోగిపేట

చదువు చారేడు... పుస్తకాలు బారేడు.. అన్న చందంగా తయారైంది ఇప్పటి విద్యా వ్యవస్థ. నర్సరీ, ఎల్కేజీ నుంచే బాల్యంపై పెనుబారం పడుతోంది. బాల్యంలో ఆడుతూ పాడుతూ గడపాల్సిన చిన్నారులు చదువు కోసం తాహతుకు మించి బరువులు మోస్తూ ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. పిల్లల తల్లిదండ్రులు చదువుల కోసం పాఠశాలలకు పంపుతున్న అన్న ధ్యాసే తప్ప.. వారు మోస్తున్న పుస్తకాలను గమనించడం లేదు. చిన్నారులు మోస్తున్న పుస్తకాలపై ఎవరు దృష్టి పెట్టడం లేదు అన్న ఆరోపణలున్నాయి. విద్యార్థులు తాము మోయాల్సిన బరువు కంటే ఎక్కువగా పుస్తకాల బరువులు మోస్తూ అనర్థాలు తెచ్చుకుంటున్నారు. ఐదేళ్ల నుంచి 15 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలు అధిక బరువులను మోయకూడదన్న ప్రభుత్వ నిబంధనలు ఎక్కడ అమలు జరగడం లేదు. ప్రతిరోజు ఉదయం చిన్న పిల్లలు తమ పుస్తకాల బ్యాగులను భుజాన వేసుకొని, లంచ్ బాక్స్ చేతిలో పట్టుకొని ఉత్సాహంగా పాఠశాలలకు వెళుతుంటారు. సాయంత్రం మాత్రం నీరసంగా ఇంటికి రావడం జరుగుతుంది. పుస్తకాల బరువులను చూసిన తల్లిదండ్రులు ఏమి చేయాలో అర్థం కాక.. తలలు పట్టుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. విద్యావ్యవస్థలో పెన్ను మార్పులు వస్తున్న.. అవేవీ ప్రస్తుతం ఆచరణలో పెట్టడం లేదు. ప్రవేట్ పాఠశాలల కోసం ప్రభుత్వాలు ప్రత్యేక నిబంధనలు తీసుకువచ్చిన అవేవీ ఆచరణలో పెట్టడం లేదు అన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ పుస్తకాలతో పాటు.. ప్రవేట్ పాఠశాలకు సంబంధించిన మరికొన్ని పుస్తకాలను వారికి అంటగడుతున్నారు. పాఠశాలల్లో విద్యా శాఖ తనిఖీలు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆరు సబ్జెక్టులకు ఆరు పాఠ్యపుస్తకాలు, ఆరు నోటు బుక్కు పుస్తకాలతో పాటు కాపీరైట్ కు సంబంధించిన నాలుగు పుస్తకాలు ఉంటాయి. ప్రైవేటు పాఠశాలలు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ తల్లిదండ్రులపై ఫీజుల బరువు, విద్యార్థులపై పుస్తకాల బరువులు వారి నడ్డి విరుస్తున్నాయి. ఒకటో తరగతి చదివే విద్యార్థికి సుమారుగా 14 పుస్తకాలు ఉండాలి. ప్రస్తుతం ఒక్కో విద్యార్థికి 30 నుంచి 32 పుస్తకాలు ఉంటున్నాయి. అనవసర పుస్తకాల బరువును మోస్తున్న చిన్నారుల వెన్నుముకపై తీవ్రమైన ప్రభావం చూపి ఎదుగుదల సక్రమంగా జరగకపోయే ప్రమాదం ఉంది. పిల్లల్లో సాధారణంగా 15వ ఏళ్లలోపు శరీరంలో వివిధ మార్పులు చోటుచేసుకుంటాయి. పాఠశాలల వయసులో మోయాల్సిన భారం కంటే అధిక బరువులు మోయడం వల్ల ఇబ్బందులు వచ్చే ప్రమాదం ఉంది. వెన్ను ఒకవైపునకు వంగిపోవడాన్ని స్కాలియోసిస్ గా పరిగణిస్తారు. ఇటువంటి ఇబ్బందులను తొలి దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించాలి. అధిక బరువుతో కూడిన పెద్ద సైజు స్పోర్ట్స్ బ్యాగు లాంటి కూడిన పెద్ద సైజు స్పోర్ట్స్ బ్యాగు లాంటివి కూడా పుస్తకాలకు సరిపడా తేలికైనవి కొనుగోలు చేయాలి. విద్యార్థి పరుగులు పుస్తకాల బ్యాగు బరువు 15% మించరాదు. బ్యాగులో రెండు భుజాలపై సమానంగా బరువు పడే రీతిలో తగిలించుకోవాలి. ఒకవైపునే తగిలించుకోవడం వలన భుజం నొప్పి, మెడ నొప్పికి లోనవుతారు. బ్యాగులో పుస్తకాల అమెరికా చాలా ముఖ్యం. లావుగా ఉన్నవి భుజానికి వీపునకు తగిలేలా సర్దుకోవాలి. బ్యాగు కింది వరకు వేలాడుతూ ఉండరాదు. నిత్యం వ్యాయామం చేయడం వలన శారీరకపరమైన ఇబ్బందులను అధిగమించవచ్చు. నర్సరీ నుంచి పదవ తరగతి వరకు ప్రైవేట్ పాఠశాలలో చాలా బుక్స్ తీసుకోవాల్సి వస్తుంది. వీటికి గాను నోట్ బుక్కులు, ఐఐటి, వర్క్ బుక్స్, సీబీఎస్సీ బుక్కులు తీసుకోవాల్సి వస్తుంది.

విద్యార్థుల మానసిక స్థితిపై ప్రభావం



అధిక బరువు మోయడం వల్ల విద్యార్థుల్లో మొదటగా మానసిక స్థితిపై ప్రభావం పడుతుంది. పాఠశాలలకు వెళ్లాలంటే ఇంత బరువు మోయాల అనే భయం కలుగుతుంది. శారీరక పెరుగుదలకు ఇబ్బంది కలుగుతుంది. పిల్లల ఎముకలు, వెన్నుముక ఎక్కువ బరువులు మోయరాదు. భవిష్యత్తులో వెన్నుపూసకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.

– డాక్టర్ శంకర్ బాబు, జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలను కాపాడుకోండి



నవతెలంగాణ-నారాయణఖేడ్

వాహనాలు నడుపుతున్నప్పుడు ప్రతీ ఒక్కరూ హెల్మెట్‌లు ధరించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. 'మీ జీవితం, మీ చేతుల్లో ఉంది.. హెల్మెట్ ధరించండి, ప్రమాదాల్లో మిమ్మల్ని మీరు రక్షించుకోండి' అనే కాన్సెప్ట్‌తో సంగారెడ్డి పట్టణంలోని హెూప్ న్యూరో ఆసుపత్రి యాజమాన్యం మరియు నారాయణఖేడ్ సబ్ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖేడ్ పట్టణంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై.. ర్యాలీలో పాల్గొన్న వారికి హెల్మెట్‌లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన సీసీలతో స్పోర్ట్స్ బైక్‌లు మార్కెట్‌లోకి చాలా వస్తున్నాయని.. అయితే వాటి మోజులో పడి హెల్మెట్‌లు ధరించకుండా భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో భరతనాట్యం చేసిన చిన్నారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఎంపీపీ తనయులు క్రర రమేష్ చౌహాన్,నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, వెంకటరెడ్డి, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై కారు దగ్ధం



నవతెలంగాణ-సదాశివపేట

జాతీయ రహదారి 65పై వెళ్తున్న ఓ కారులో ఆకస్మికంగా మంటలు చెలరేగి దగ్ధమైంది. డ్రైవర్ అప్రమత్తమే పక్కకు నిలపగా.. అందులోని వారందరూ కిందికి దిగడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ఘటన సదాశివపేట మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ శివారులో ఆదివారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెనాల్ట్ డస్టర్ కారు ఆదివారం సదాశివపేట వైపు నుంచి నర్సాపూర్ వైపు జాతీయ రహదారి 65పై వెళ్తుండగా.. పెద్దాపూర్ గ్రామ సమీపంలో ఆకస్మికంగా మంటలు వ్యాపించాయి. ఇది గమనించిన డ్రైవర్ రోడ్డు పక్కకు కారు ఆపడంతో.. అందులో ప్రయాణిస్తున్న ఏడుగురు బయటికి దిగారు. దీంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందడంతో వారు వచ్చి మంటలను ఆర్పివేశారు.

మంచినీటి ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన కల్హేర్ గ్రామంలో రూ.29.3 లక్షలతో 90 వేల లీటర్ల కెపాసిటీ గల మంచి నీటి ట్యాంకు నిర్మాణానికి ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలకులు గ్రామీణ ప్రాంత ప్రజలను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఆత్మ కమిటీ రమావత్ రాం సింగ్, ఎంపీపీ సుశీల అంజయ్య,జెడ్పీటీసీ నర్సింహా రెడ్డి,జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలి,వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి, రైతుబంధు అధ్యక్షులు దుర్గారెడ్డి, బాచేపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్సాయిబాబా గౌడ్, స్థానిక గ్రామ సర్పంచ్ లక్ష్మీ బాలయ్య ,ఎంపీటీసీ సంగప్ప,అంజయ్య,మండల కో ఆప్షన్ సభ్యులు ఘని,ఎంపీపీ తనయులు జలెందర్, కల్హేర్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు సంతోష్, కృష్ణపూర్ సర్పంచ్ కృష్ణ రెడ్డి, ప్రశాంత్ సాగర్ పాల్గొన్నారు.





జాతీయ రహదారిపై ఇసుక మేటలు

- పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి సదాశివపేట వరకు
- సదాశివపేట నుంచి మోమిన్‌పేట బీటీరోడ్డుపై పేరుకుపోయిన ఇసుక
- ఇసుకలో జారిపడుతున్న వాహనాలు

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి సదాశివపేట మండల పరిధిలో విస్తరించిన 65 నంబరు జాతీయ రహదారిపై ఇసుక మేటలు వేసినా పట్టించుకునే వారే కరువయ్యారు. పోతిరెడ్డిపల్లి నుంచి సదాశివపేట వరకు, సదాశివపేట నుంచి మోమిన్‌పేట వరకు ప్రతి రెండు ఫర్లాంగుల దూరంలో వంద మీటర్ల వరకు బీటీ రోడ్డుపై ఇసుక మేటలు వేసింది. ప్రతి క్షణం ద్విచక్ర వాహనాలతో పాటు భారీ కంటెయినర్లు ఈ రోడ్డు మీద రాకపోకలతో రద్దీగా ఉంటుంది. ఒక్కోసారి పక్కపక్కన మూడు భారీ వాహనాలు వెళ్తూ రోడ్డు అంచున ఇసుక మేటలపై జారి పడుతూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వేగంగా వెళ్తున్నప్పుడు ద్విచక్ర వాహనదారుల పరిస్థితి మరీ ఘోరంగా ఉంటుంది. వెనుక నుంచి ఒకేసారి మూడు వాహనాలు పక్కపక్కనే వచ్చినప్పుడు ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై ఇసుకలో జారీ పడుతున్నారు. ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు అధికారులకు కనిపించినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. 65వ జాతీయ రహదారిపై ఇసుక మేటలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.



7న ఎస్ఆర్ఎం కళాశాలలో జాబ్‌మేళా

నవతెలంగాణ-జోగిపేట

ఈనెల 7న జోగిపేటలోని ఎస్ఆర్ఎం కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జోగిపేట ఎస్ఆర్ఎన్ కళాశాల ప్రిన్సిపల్ బి.నరసింహారెడ్డి తెలిపారు. హైదరాబాదులోని ప్రముఖ కంపెనీ ఎమ్మెస్ఎన్ లాబరేటరీస్ లిమిటెడ్ ఫార్మా కంపెనీలో ఉద్యోగాల నియామకానికి ఈ జాబ్‌మేళా ఉంటుందన్నారు. ఉదయం 9:00 గంటల నుంచి ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. ఇంటర్మీడి యట్(ఎంపీసీ, బైపీసీ, ఫార్మాటెక్) 2022, 2023 సంవత్సరాల్లో పాసై.. 20 ఏండ్లలోపు వయస్సు ఉన్నవారు అర్హులన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.11,000 వేతనం, సబ్సిడీస్ క్యాంటీన్ మరియు హాస్టల్ వసతి ఉంటుందన్నారు. కంపెనీ నుంచి ఫ్రీ ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం కల్పిస్తారన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు కంపెనీ నిధులతో ప్రముఖ యూనివర్సిటీ నుండి 3 ఏండ్ల డిగ్రీ చదివిస్తారన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
సోమవారం 03 జులై 2023



సదాశివపేట వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని ఓ ప్రవేట్ హోటల్లో సదాశివపేట వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ అనుబం ధం)నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షు డిగా కైరంకొండ నర్సింలు(సాక్షి),గౌరవ అధ్యక్షుడిగా హాజీ(సియాసత్), ప్రధాన క్మకార్యదర్శిగా దోమకొండ నరేష్ (ఆంధ్రజ్యోతి), ముఖ్య సలహాదారుడిగా జైరాం(మన తెలంగాణ), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాగుల విజయ్ కుమార్ (ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షుడిగా దుర్గాప్రసాద్ (వెలుగు), వెంకట్(నమస్తే తెలంగాణ), ట్రెజరర్‌గా బిట్ల రాజు(ఆంధ్రప్రభ), సహాయ కార్యదర్శిగా పోల వీరేశం (నవతెలంగాణ), సంయుక్త కార్యదర్శిగా పోల వెంకటేశం(ప్రజా ప్రక్షం),సభ్యులుగా రమేష్(నినాదం)లు ఎన్నికయ్యారు.

మూడోసారి కేసీఆర్‌నే సీఎంగా కోరుకుంటున్న ప్రజలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌నే ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం గోల్కొండలో నిర్వహించిన జగదాంబ మహంకాళీ బోనాల జాతర తొట్టెల కార్యక్రమంలో నీలం మధు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు తీసుకువచ్చి అభివృ ద్ధిలోకి వచ్చేలా కృషిచేసేలా చూడాలని అమ్మవారిని కోరుకు న్నట్టు చెప్పారు. బోనాలు, జాతర మహోత్సవాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ప్రజలు ఆనందాల మధ్య పండుగలు జరుపుకుంటున్నారంటే అందుకు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయానికి రూ.50 వేల విరాళం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణ పరిధిలో గల ఏడో వార్డు సిద్దాపూర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి డీసీసీబీ వైస్ చైర్మెన్ రూ.50 వేల విరాళాన్ని ఆదివారం అందజేశారు.

బోనాల ఉత్సవాల కోసం లక్ష విరాళం..



సదాశివపేట పట్టణంలోని సిద్దాపూర్ కాలనీలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని బోనాల ఉత్సవాలకు పట్నం మాణిక్యం రూ.లక్ష విరాళానాన్ని ఇస్తామని హామీ ఇచ్చారు.

ఆలయ నిర్మాణానికి నాగేష్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని కొనాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి నిర్మాణ ఖర్చుల నిమిత్తం తన వంతుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్ రూ.50,000 సాయం చేశారు. అనంతరం నాగేష్ మాట్లాడుతూ.. ఆలయాలు హైందవ సంస్కృతికి చిహ్నాలు అని.. వాటిని కాపాడుకోవడం ధర్మమన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శోభారాణి సంగమేశ్వర్, రాష్ట్ర టీచర్స్ యూనియన్ నాయకులు పట్లోళ్ల చంద్ర శేఖర్, బీఆర్ఎస్ నాయకులు మిట్టప్ప, వీర మల్లేశం, ఉప్పరి రాజు, ఈశ్వరప్ప, సంగప్ప, రియాజ్ ఆత్మకూర్ నాగేష్ యువసేన నాయకులు బక్కప్ప, ప్రసాద్ గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మాసానిపల్లిలో రూ.5 లక్షలతో సీసీరోడ్డు ప్రారంభం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని మాసానిపల్లి గ్రామంలో రూ.5 లక్షలత నిర్మించనున్న సీసీరోడ్డు పనులను అందోల్ జడ్పిటిసి కే. రమేష్ ఆదివారం ప్రారంభించారు. గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయం నుంచి ప్రారంభం కానున్న సీసీరోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. గ్రామస్తుల కోరిక మేరకు జెడ్పీటీసీ నిధుల నుంచి నిధులు మంజూరీ చేసినట్టు తెలిపారు.పనులను నాణ్యతగా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిన్న జనార్దన్, గ్రామ నాయకులు అశోక్, శివచందర్, సత్యం, కుమార్ గౌడ్, బాలరాజ్ పాల్గొన్నారు.

ఎంపీటీసీ సొంత నిధులతో రోడ్డు నిర్మాణం



నవతెలంగాణ-మునిపల్లి

సొంత నిధులతో రోడ్డు నిర్మాణాన్ని చేపట్టి ఎంపీటీసీ విజయ సుధాకర్ రెడ్డి దాతృత్వాన్ని చాటుకున్నారు. మండల కేంద్రమైన మునిపల్లిలోని స్మశాన వాటిక నుంచి గోపులారం వరకు రూ.12,00,000 లక్షల సొంత నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టినట్టు ఎంపీటీసీ తెలిపారు.

అస్తబల్ తోటలో వన భోజనాలకు అనుమతివ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆషాడ మాసం సందర్భంగా సంగారెడ్డి పట్టణం అస్తబల్ తోటలో భక్తులకు వన భోజనాలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని జన జాగృతి సేన అధ్యక్షుడు బంగారు కృష్ణ డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయం అయిన బోనాల పండుగ, వన భోజనాలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వన భోజనాలకు అనుమతివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ పహిల్వాన్, మహేష్, రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

జిన్నారం ప్రభుత్వ కళాశాలలో ఇంగ్లీష్ మీడియం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించినట్టు కళాశాల ప్రిన్సిపల్ నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. జిన్నారం పరిసర ప్రాంతాలకు చెందిన పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, తెలుగు మీడియం తో పాటుగా బైపిసి ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం కూడా ప్రారంభించినట్లు చెప్పారు.

వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు



నవతెలంగాణ-జోగిపేట

వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్టు అందోల్ జోగిపేట మున్సిపల్ 20వ వార్డు కౌన్సిలర్ చందర్ నాయక్ తెలిపారు. ఆదివారం వార్డులో మునిసిపల్ సిబ్బందితో మురికి కాల్వలు శుభ్రం చేయించారు. చెత్తాచెదారం తీసివేయించారు. పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వార్డు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు సమాచార ఇవ్వాలని కోరారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. తాను ఎల్లప్పుడూ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. అవసరమైన చోట మురికి కాలువలు, సిసి రోడ్లు వేస్తున్నామన్నారు.



గడపగడపకు నరేంద్ర మోడీ పథకాలు

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని హనుమాన్ మందిర్ నుంచి కొత్త బస్ స్టాండ్ వద్దకు మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో మేరా బూత్ సబ్సే మస్బుత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ కేంద్ర పార్టీ నుంచి ముఖ్య అతిథులుగా కర్ణాటక నుంచి వచ్చిన తెలంగాణ విస్తరక్ రవి జవాలగి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు తిరిగి ప్రధాని నరేంద్ర మోడీ గత తొమ్మిదేండ్ల నుంచి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రవేశాపెట్టిన పథకాలను వివరించి కరపత్రాలను అందచేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ టీ.సాయి కిరణ్ రెడ్డి,సీనియర్ నాయకులు టీ. రవీందర్ రెడ్డి, జి. రాఘవేంద్ర రెడ్డి, ఉదయ్ కిరణ్, బాల్ సింగ్, సమ్మయ్య, రోహిత్ సింగ్,రాజ,జిల్లా మహిళా కార్యవర్గ సభ్యురాలు టీ. మేఘన రెడ్డి,బొల్లారం మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు డి. స్రవంతి నరసింహా రెడ్డి,శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ నూతన కమిటీ సభ్యులకు సన్మానం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్లుగా నియమితులైన నిజాంపూర్ మాజీ సర్పంచ్ కరుణాకర్, వెల్టూర్ గొల్ల నవీన్, మద్దికుంట గ్రామానికి చెందిన చిన్న, అరిఫొద్దీన్‌లను రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింత ప్రభాకర్ తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం సన్మానించారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వం కూడా మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్లు తీసుకొచ్చిన దాఖలాలు లేవని.. సీఎం కేసీఆర్ మాత్రమే రిజర్వేషన్లను తీసుకురాగలిగారన్నారు. దళారి వ్యవస్థను రూపుమాపరని కొనియాడారు. మహిళలను కూడా మార్కెట్ కమిటీల్లో చైర్మెన్లుగా నియమించే వ్యవస్థను తెచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతుసంక్షేమ కోసం రైతుబీమా, రైతుబంధు, విత్తనాల్లో రాయితీ, 24 గంటల ఉచిత విద్యుత్ లాంటి ఎన్నో పథకాలను తీసుకువచ్చారన్నారు. రైతుల బాగోగులు తెలుసుకొని.. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో విత్తనాలు, ఎరువులు అందేలా చూడాలని నూతన డైరెక్టర్లకు సూచించారు. తదనంతరం ఆరూర్ గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్‌లో 5 లక్షల తో నూతనంగా షెడ్డు నిర్మించుకునేందుకు ఆలయ కమిటీ సభ్యులకు ప్రొసీడింగ్ అందించారు. ఈ కార్యక్రమాల్లో సొసైటీ చైర్మెన్ రత్నాకర్ రెడ్డి, ఎంపీటీసీలు మాధవరెడ్డి, అల్లం లలిత, సర్పంచ్ లక్ష్మారెడ్డి, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు పెద్దగొల్ల ఆంజనేయులు, అరిఫొద్దీన్, సొసైటీ వైస్ చైర్మెన్ పాండు నాయక్, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికా బద్ధంగా కాలనీల అభివృద్ధి



నవతెలంగాణ-పటాన్‌చెరు

జిహెచ్ఎంసీ పరిధిలోని డివిజన్‌లో నూతనంగా ఏర్పడుతున్న కాలనీల్లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సింఫనీ కాలనీలో రూ.42 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో కాలుష్యానికి చిరునామాగా ఉండే ఈ ప్రాంతం.. నేడు గేటెడ్ కమ్యూనిటీలకు నివాసంగా అభివృద్ధి చెందడం సంతోషకరమన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించాలన్న సమున్నత లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఆల్విన్ కాలనీ నుండి సింఫనీ కాలనీ వరకు మూడు కోట్ల రూపాయలతో సీసీరోడ్డు పనులు పూర్తి చేశామని, అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని గ్రీన్ మెడోస్ మీదుగా సింఫనీ వరకు మరో సీసీరోడ్డు నిర్మాణం అందుబాటులోకి తీసుకొని వచ్చామన్నారు. వీటి మూలంగా పది కాలనీల ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్ సింఫనీ కాలనీ అధ్యక్షులు ఉదయ్ రామ్, ప్రధాన కార్యదర్శి బండి సుభాష్, జాయింట్ సెక్రెటరీ వి.నవీన్, కోశాధికారి నిఖిల్, కమిటీ సభ్యులు సతీష్, యోగేష్, కాలనీ పెద్దలు కాసాల సుధాకర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

పథకాల పేర ప్రజలను మోసం చేస్తున్న సర్కార్



నవతెలంగాణ-జహీరాబాద్

పథకాల పేర జిమ్మిక్కులు చేస్తూ ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా మోసం చేస్తున్నదని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మహా సంపార్క్ అభియాన్‌లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం ఉగ్గెలి జంక్షన్ నుంచి శివాజీ విగ్రహం గుండా షెట్కార్ ఫంక్షన్‌హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యదర్శి జగన్నాథం ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డిరెడ్డి, జిల్లా అధ్య క్షులు నరేంద ర్‌రెడ్డిలు హాజరై మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్లు పూర్తైన సందర్భంగా మహా జన సంపార్క్ అభియాన్ పేరుతో ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్నట్టు చెప్పారు. నేడు ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తున్నదన్నారు. ప్రపంచంలో 5వ ఆర్థిక వ్యవస్థగా భారత్ చేరుకున్నదని.. దేశంలో రైల్వేలు, రోడ్లు, విమానాశ్ర యాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచితంగా రూ.5 లక్షల వరకు వైద్యం అందిస్తున్నట్టు చెప్పారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు 75 రకాల పథకాలను మోడీ సర్కారు అందిస్తున్నదన్నారు. కానీ రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అడగడుగునా మోసం చేస్తున్నదన్నారు. దళితుల 3 ఎకరాల భూమి, నిరుద్యోగం, ధరణి లాంటి అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంచేందర్ రాజానర్సింహా, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, పార్లమెంట్ కన్వీనర్ రవిగౌడ్, అసెంబ్లీ ప్రభారీ నటరాజ్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ జనార్దన్ రెడ్డి, జనసంపార్క్ అభియాన్ కో-ఆర్డినేటర్ మల్లికార్జున పాటిల్, జిల్లా అధికార ప్రతినిధి సుదీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-రామచంద్రాపురం

బెల్ టౌన్షిప్‌లోని శ్రీ శిరిడీ సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో గల అక్షయ హాలులో ఆదివారం సిటిజన్ హాస్పిటల్స్ నల్లగండ్ల వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎత్తు, బరువు, రక్తపోటు, షుగర్, పల్స్, కంటి, దంత, పరీక్షలతో పాటు ఈసీజీ. మొదలగు పరీక్షలు నిర్వ హిం చారు. వైద్యులు వెన్నెల, రామ్స్ , షబ్బీర్ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. మారిన జీవన శైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల వల్ల అనేక వ్యాధులకు గురవుతున్నారన్నారు. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అని.. కాబట్టి తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ నిత్య వ్యాయామం, మెడిటేషన్, యోగ, ధ్యానము, నడక కనీసం 40 నిమిషాలు చేయాలన్నారు. సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గ్రుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. సాధ్యమైనంత మేరకు ఆల్కహాల్, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శిరిడీ సాయి బాబా దేవస్థానం పాలక మండలి సభ్యులు జీఎస్‌డీ గుప్త, సుభాష్ కిరణ్, శాంత, నాగమణి మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కుమారి అఖిల, వినీల, దీపిక, శివం రామిరెడ్డి, పాలం శ్రీను మరియు హాస్పిటల్ ప్రతినిధి హరీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో 160 మందికి వైద్యసేవలు అందించారు.

దళితులపై రాష్ట్ర ప్రభుత్వానికి వివక్ష



నవతెలంగాణ-పటాన్‌చెరు

దళితులపై రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర వివక్ష ఉన్నదని వైయస్సార్ టీపీ రాష్ట్ర దళిత విభాగం నాయకులు డప్పు రాజు ఆరోపించారు. ఆదివారం చిట్కుల్‌లో రాజు మాట్లా డుతూ.. అకాల మరణం చెందిన గిడ్డంగుల సంస్థ చైర్మెన్ సాయిచంద్‌కు రాష్ట్రప్రభుత్వం అధికార లాంఛనాలతో దహన సంస్కారం చేయకపోవడాన్ని తీవ్రంగా ఆక్షేపిం చారు. గతంలో కూడా ఎమ్మెల్యే సాయన్న, ప్రజా గాయకుడు అంజన్నల పైన కూడా ప్రభుత్వం వివక్ష చూపిందని వాపోయారు. గతంలో కేసీఆర్‌కు నచ్చిన పలువురు సినిమా వాళ్లకు అంత్యక్రియల్లో దక్కిన గౌరవం తెలంగాణ దళిత ప్రజా ప్రతినిధులకు దక్కకపోవడం.. దళితులపై సర్కారు వివక్ష కాదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, హరీశ్‌రావులు సాయిచంద్ ఇంటికి వెళ్లి పరామర్శించారు.. వారి కుటుంబాన్ని ఓదార్చడంతో పాటు మంత్రులు అంత్య క్రియలో పాల్గొన్నార న్నారు. కానీ అధికారి క లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలనే ఆలోచన రాకపోవడం గమనార్హమన్నారు. తెలంగాణ ఉద్యమానికి గళమై.. కేసీఆర్ అధికారంలోకి రావడానికి గొంతుకై.. కాలికి గజ్జే కట్టి పాట పాడిన సాయిచంద్ విషయంలో తెలంగాణ సర్కారు ఇలా వ్యవహరించడం దళితులపై వారికి ఉన్న ప్రేమ ఏ పాటిదో తెలియజేస్తున్నదన్నారు.

కేంద్రం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి



నవతెలంగాణ-జిన్నారం

నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ విస్తారక్ సంతోషి, ఉదయ్ కుమార్‌లు పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ మండలాధ్యక్షుడు బండి శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జిన్నారంలో ఏర్పాటు చేసిన మేరా భూత్ సబ్సే మజ్బూత్ కార్యక్రమానికి తాత్కాలిక విస్తారక్ సంతోషి ,ఉదయ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై బిజెపి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. పార్టీ పటిష్టత, బూత్ నిర్మాణం, దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల వద్దకు ఎలా తీసుకెళ్లాలో అనే అంశాలపై తగిన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, దళితమోర్చా జిన్నారం మండల అధ్యక్షులు అన్నారం సాయికిరణ్, మండల ప్రధాన కార్యదర్శి మున్ని నర్సింలు,సోలక్పల్లి వార్డ్ మెంబర్ బిజెపి నాయకులు జగన్ రెడ్డి, వావిలాల అధ్యక్షులు రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు

కులవృత్తుల ఆర్థికాభివృద్ధికి సంపూర్ణ సహకారం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

సీఎం కేసీఆర్ నాయకత్వంలో కులవృత్తుల ఆర్థికాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం పాశమైలారం గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన కుమ్మరుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉనికి కోల్పోతున్న కులవృత్తులకు జీవం పోసిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. కులవృత్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇటీవల బీసీబంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో కుల వృత్తుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామన్నారు. సొంత నిధులతో వివిధ కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నామన్నారు. వచ్చే నెలలో కుమ్మరుల కోసం 500 గజాల స్థలంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ తగు ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న సీఎం కేసీఆర్ ను ప్రతి ఒక్కరు నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, గ్రామ ఇంచార్జ్ సర్పంచ్ కృష్ణ యాదవ్, నాయకులు వెంకట్ రెడ్డి, కుమ్మరి సంఘం ప్రతినిధులు మల్లేష్, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, గ్రామ ప్రజా ప్రతినిధులు, కుమ్మర సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జములతాండాలో జీపీ భవనానికి భూమిపూజ



నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని జముల తాండాలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించబోయే గ్రామ పంచాయతీ భవనానికి ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆదివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 500 జనాభా ఉన్న ప్రతీ తాండాను, గ్రామాన్ని పంచాయతీగా మార్చి.. వాటి అభివృద్ధికి కోసం ప్రతీ పంచాయతీకి భవనాలను సైతం నిర్మిస్తున్నదన్నారు.

అనంతరం అదే గ్రామానికి చెందిన లచ్చిబాయి మీద పది రోజుల క్రితం సిర్గాపూర్ గ్రామ శివారులో కొందరు దుండగులు దాడి చేసి.. ఆమె వద్ద ఉన్న నగలు, కొంత నగదును దోచుకుని తీవ్రంగా కొట్టి పరారయ్యారు. దీంతో బాధితురాలి ఇంటికెళ్లి ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ విషయమై పోలీస్ అధికారులతో మాట్లాడి.. దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మహిపాల్ రెడ్డి, ఖేడ్ మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, సర్పంచ్ దివ్యభారతి చరణ్, అనంతసాగర్ సర్పంచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందిని పర్మిట్ చేయాలి



నవతెలంగాణ-హత్నూర

గ్రామ పంచాయతీ సిబ్బంది అందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. హత్నూర మండల కార్మికుల సమావేశం ఆదివారం దౌల్తాబాద్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి సాయిలు హాజరై మాట్లాడారు. గ్రామ పంచా యతీ కార్మికులు అనేక ఏండ్ల నుంచి పనిచేస్తూ గ్రామాలను శుభ్రం చేస్తున్నా.. వారికి కనీసం వేతనం ఇవ్వకపోవడం సరికాదన్నారు. గత తొమ్మిదేండ్లలో సమస్యల పరిష్కారం కోసం ఎన్నోమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పంచాయతీ సిబ్బంది అందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, బిల్ కలెక్టర్లు కారోబార్లను సహాయ కార్యదర్శిగా గుర్తించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, సబ్బులు నూనెలు బెల్లం అందిం చాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనియన్ల ఆధ్వర్యంలో జేఏసీగా ఏర్పడి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌కు 17 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇచ్చామని.. జులై 5 వరకు ప్రభుత్వం సమస్యను పరిష్కరించని యెడల.. 6వ తేదీ నుంచి అన్ని మండలాల్లో గ్రామ పంచాయతీ సిబ్బంది పనులు బంద్ పెట్టి ఎంపీడీవో ఆఫీస్ వద్ద టెంటువేసుకుని సమ్మెలోకి వెళ్తారన్నారు.ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు షబ్బీర్, శేఖర్, గ్రామపంచాయతీ నాయకులు వెంకటయ్య, అశోక్, తిరుపతి చారి, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పీఆర్సీ కమిషన్‌ను వెంటనే వేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

వేతన సవరణ కాలం జూన్ 30తో ముగిసినందున ప్రభుత్వం వెంటనే పీఆర్సీ కమిషన్ వేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వై. అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని ఉపాధ్యాయ భవన్‌లో జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశోక్ హాజరై మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరల సూచికను పరిగణలోకి తీసుకుని, వేతన సవరణ కాలం ముగిసినందున రాష్ట్ర ఉద్యోగులకు వెంటనే పీఆర్సీ కమిషన్ వేయాలన్నారు. వేతనాలు సవరించేందుకు ఎక్కువ సమయం పడుతున్న సందర్భంలో మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యా శాఖలో పద్దెనిమిదేళ్లుగా పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు లేవు అని అన్నారు. ఎనిమిదేండ్లుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు లేవని మండిపడ్డారు. ఐదేండ్లుగా బదిలీలు లేవన్నారు. అందుకే ప్రభుత్వం ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని, వెంటనే ఉపాధ్యాయులకు బదిలీల, పదోన్నతులు కల్పించాలన్నారు.జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్‌లు మాట్లాడుతూ.. గత సంవత్సరం మే నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ పార్ట్ ఫైనల్లు, లోనులు, టియస్ జిఎల్ఐ లోనులు, మెచ్యూరిటీ మొత్తాలు గత పది నెలలుగా మంజూరు కాకుండా పెండింగులో ఉన్నాయి అని అన్నారు. ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ బిల్లులు, సరెండర్ బిల్లులు, పెండింగ్ సాలరీ బిల్లులు నెలల తరబడి మంజూరు కాకుండా పెండింగులో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లు లను వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, లక్ష్మయ్య యాదవ్, జీవన్ రావ్, గోవింద్ రెడ్డి, సోమశేఖర్, భాస్కర్, కంరోద్దీన్,జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, బిచ్చయ్య, నాసర్ పటేల్, విజయ భాస్కర్, జిల్లా కార్యదర్శులు మల్లికార్జున్, రాంతీర్థ్ నర్సింలు, మొగుడంపల్లి అధ్యక్షులు జగదీశ్వరయ్య, సామెల్, శ్రీశైలం పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కంది


మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంద్రకరణ్‌లో 1995-96 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. 25 ఏండ్ల తర్వాత మళ్లీ వారి బడి విషయాలను స్మృతికి తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి, రాజా మల్లయ్య, వెంకట రమణ, మాధవరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థుల ఉన్నతిని తెలుపు తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థీ వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మహిపాల్, మల్లేష్, శ్రీధర్, శ్రీనివాస్, జనార్దన్, గోపాల్, నరసింహులు, రమేష్, పాండు, శ్రీనివాస్, శ్రీనివాస్ చారీ, శంకర్, చందర్, నర్సింలు, శ్రీనివాస్, ఉమారాణి, సునీత, శ్యామల, అనిత, మాధవి, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

మంగంపేటలో బీజేపీ సమావేశం



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండలం మంగంపేట గ్రామంలో బీజేపీ శ్రేణులు ఆదివారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. పోలింగ్ బూత్ నంబర్ 40లో నరేంద్ర మోడీ 9 ఏళ్లలో చేపట్టిన చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా స్టిక్కర్లు వేస్తూ పోలింగ్ అధ్యక్షులు మాచబోయిన శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజి రెడ్డి పటాన్చెరు మాజీ అసెంబ్లీ కన్వీనర్ నర్సింగ్ రావు, సంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, దోమడుగు మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, అశోక్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కె.వెంకటాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు 50 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దయాకర్ ఆధ్వర్యంలో ఆదివారం మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. ఒకప్పుడు నిజాంపేట కరువు మండలంతో విలవిలలాడేదని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి నిజాంపేట మండలానికి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, ద్వారా నీటిని తరలించి కరువును పారదోలారన్నారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ దయాకర్, జనగామ స్వామి, రాజేందర్, రవి, రాజు, పెద్ద రాజు, వెంకట్, సోమన్న సుధాకర్, బైండ్ల నందు, కాస అనిల్, అక్కల దుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు

మానసిక ఆందోళనతో వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : ఆర్థిక ఇబ్బందులతో భర్త ఆత్మహత్య చేసుకోవడంతో మానసికంగా కృంగిపోయిన భార్య తాను కూడా ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో ఆదివారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మనోహరాబాద్ మండలం కూచారం గ్రామానికి చెందిన మజ్జతి రవీందర్ చెల్లెలు సరితను గత 19 సంవత్సరాల క్రితం చిన్న రావులపల్లి గ్రామానికి చెందిన సారాగి సత్యనారాయణకు ఇచ్చి వివాహం జరిపించారు. ఇటీవలే సత్యనారాయణ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. దాంతో మానసికంగా కృంగిపోయిన సరితను సోదరుడు అయిన రవీందర్ పిల్లలతో సహ కూచారం గ్రామానికి తీసుకువచ్చినట్టు తెలిపారు. అయినప్పటికి సరిత మానసికంగా ఆందోళనకు గురౌతున్నట్టు తెలిపారు. కాగా శుక్రవారం మద్యాహ్నం మీ నాన్న లేకుండ నేను బ్రతకలేను, నేను కూడా చనిపోతాను జాగ్రత్తగా ఉండాలని కొడుకు నిశాంత్‌కు చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయింది. దాంతో గ్రామంలోని చెరువు కుంటలలో వెదికినట్టు తెలిపారు. కాగా ఆదివారం ఉదయం తన ఇంట్లోనే ఉన్న వాటర్ సంప్‌లో పడి సరిత మృతి చెందినట్టు గుర్తించినట్టు తెలిపారు. మృతురాలి సోదరుడు రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు మనోహరాబాద్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ సందీప్‌రెడ్డి తెలిపారు.

రోటరీ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవం



నవతెలంగాణ-సంగారెడ్డి

మంజీర రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథులు టి వి జి మూర్తి, అసిస్టెంట్ గవర్నర్ మహిపాల్ రెడ్డిలు సభ్యులకు సన్మానించారు. అధ్యక్షులుగా యం. నాగిరెడ్డి కార్యదర్శిగా ఏ. కిషన్ కోషాధికారిగా ఎస్. రమేశ్, రీజినల్ సెక్రటరీ పూసల లింగాగౌడ్, ఫాస్ట్ సెక్రెటరీ చంద్రశేఖర్ నూతన సభ్యులుగా నవాత్ నాగరాజు, శ్రీకాంత్ రెడ్డి, సంపత్ కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య పాండురంగం, రాజు గౌడ్, కమలాకర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రాత్రి వేళల్లో డంపింగ్ యార్డ్‌లో చెత్త కాల్చివేత

- వాయు, జల కాలుష్యంతో ఇబ్బందులు
- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- చెత్తను కాల్చకుండా మిషన్ ఏర్పాటు చేయాలి
- కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

డంపింగ్ యార్డులోని చెత్తను మున్సిపల్ సిబ్బంది రాత్రి వేళల్లో కాల్చడంతో పెద్ద ఎత్తున దుర్వాసనతో పాటు వాయు కాలుష్యం, నీటి కాలుష్యం ఏర్పడుతుందని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెత్తను కాల్చడంతో పెద్ద ఎత్తున పొగవస్తుండడంతో ప్రజలు శ్వాసకోశ వ్యాదుల బారినపడే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చెత్తను కాల్చకుండా మిషన్ ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆయన కోరారు. స్థానిక టాటా కాఫీ పరిశ్రమకు దగ్గరలో చెత్త డంపింగ్ యార్డును ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందులో మున్సిపల్‌కు చెందిన 16 వార్డుల చెత్తను ఇక్కడే వేస్తున్నారని తెలిపారు. గతంలో డంపింగ్ యార్డు ఏర్పాటు సమయంలో వ్యతిరేకించడంతో కలెక్టర్ చెత్తను మిషన్ ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. అలాంటి మిషన్ ఏర్పాటు చేయకుండా మున్సిపల్ సిబ్బంది రాత్రి సమయంలో కాలుస్తున్నట్టు తెలిపారు. దాంతో పెద్ద ఎత్తున పొగ రావడంతో స్థానికంగా ఉన్న వెంకటాపూర్ గ్రామంలోకి పొగవస్తున్నట్టు తెలిపారు. దాంతో ప్రజలు రోగాల బారినపడే అవకాశం ఉందని శ్వాసకోస వ్యాదులు వచ్చే అవకాశం ఉందని వెంటనే చెత్తను కాల్చకుండా మిషన్ ఏర్పాటు చేయాలని శ్రీకాంత్‌రెడ్డి కోరారు. ఇలాగే చెత్తను కాలుస్తుండడంతో మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికి స్పందనలేదని తెలిపారు. డంపింగ్ యార్డు ఎత్తులో ఉండడంతో చెత్తను కాలుస్తుండడంతో వర్షం పడినప్పుడు కాలుష్యం చెరువులోకి బోర్లలోకి వెళతుందన్నారు. దాంతో నీటి కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందన్నారు. వెంటనే చెత్తను కాల్చకుండా మిషన్ ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఫోటో వర్క్ షాప్‌ను నిర్వహించిన ఫోటో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్



నవతెలంగాణ-మెదక్ టౌన్

జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని న్యూ భారత్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మెదక్ మండల ఫోటో, వీడియో గ్రఫి వెల్ఫేర్ అస్సోసియేషన్ అధ్వర్యంలో ఉచిత ఫోటో వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా దాసరి శ్రీధర్ వ్యవహరించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపల్, 28 వ వార్డ్ కౌన్సిలర్ అర్ కే శ్రీనివాస్, రాష్ట్ర ఫోటో గ్రాఫర్ అధ్యక్షులు యస్. కే హుస్సేన్, మెదక్ జిల్లా అధ్యక్షులు బిట్ల నర్సింలు, కోశాధికారి నాగరాజు, స్పాన్సర్‌గా జీఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మూడల నరేష్ బాబు హాజరు అయ్యి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ముఖ్య అతిథులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ నందు ఫోటో కెమెరాకు సంబంధించిన మెళుకువలు, ఆధునిక టెక్నాలజీ ని గురించి రాష్ట్ర అధ్యక్షులు యస్ కే హుస్సేన్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గిరి, కోశాధికారి బందర్ చంద్ర శేకర్, ఉపాధ్యక్షులు సూర్య వంశీ, చింతల రవీందర్, స్టూడియో ఇంచార్జి ప్రదీప్, మాజీ అధ్యక్షులు అడేపు రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కంచి ఆనంద్, సలహా దారులు పి.సురేందర్, ఎం.లక్ష్మణ్, నవీన్, బెట్టింగ్ రాజు, సుమన్, బస్వరాజు, బోయిని శ్రీకాంత్, మహేందర్, విక్రమ్ తదితర ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

272వ వారం స్వచ్ఛ భారత్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామ స్వచ్ఛతే లక్ష్యంగా యువత స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. యువత చేపడుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమాలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమాలు 272వ వారానికి చేరుకున్నాయి. ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామీణ హరిత వనం పార్క్‌లో చేపట్టారు. పార్క్‌లోని చెట్ల మద్యన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. వర్షాకాలం కావడంతో మొక్కల వద్ద పిచ్చి మొక్కలు పెరగకుండా పాదులను తీసి నీరు నిలిచే విధంగా చేశారు. నేచర్ ఐకాన్ యూత్ సభ్యులతో పాటు చిన్నారులు సైతం పాల్గొని స్వచ్ఛభారత్ చేపట్టడం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది. నేచర్ ఐకాన్ యూత్ అటు స్వచ్ఛభారత్‌తోనే కాకుండా ప్రభుత్వ పథకాలను సైతం ప్రజల వద్దకు తీసుకెళ్లి వారికి అవగాహన కల్పిస్తున్నారు. అలాగే గ్రామంలో వీదులలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. గ్రామ పరిశుభ్రతను కాపాడాల్సిన బాధ్యతపై ప్రతి ఒక్కరిపై ఉందని నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు స్పష్టం చేశారు.



ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

చేర్యాల సీఐ సత్యనారాయణ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని చేర్యాల సీఐ సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండలంలోని లద్నూరు గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సీసీ కెమెరాలు గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా గుర్తుపట్టేందుకు దోహదపడతాయన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాలు ఉంటే గ్రామంలో దొంగతనాలు ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఉంటాయని ఆయన తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఆయన కోరారు. సీసీ కెమెరాలు రిపేరు అయిన వెంటనే తమకు సమాచారం అందిస్తే వెంటనే అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరు ఎస్సై నారాయణ గౌడ్, సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, రేబర్తి పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, ఉప సర్పంచ్ బెడద కుమారస్వామి, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కాసర్ల కనకరాజు, వార్డు సభ్యులు అన్నోజు శ్రీనివాస చారి, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నందా శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సోగ్గాల మనోజ్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు

ప్రభుత్వం ప్రతి కార్యకర్తను కాపాడుకుంటుంది

రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని మునిగడప గ్రామానికి చెందిన కొరమైన సంతోష్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరాడు. వైద్య ఖర్చులు ఎక్కువ మొత్తంలో అవసరమయ్యాయి. కాగా చికిత్స కోసం అతడి కుటుంబీకులు స్థానిక ఎంపీటీసీ కిరణ్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డిని కలువగా వారి సహకారంతో రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిని సంప్రదించారు. ఈ విషయాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన మంత్రి బాధితునికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ. 2.50 లక్షల ఎల్వోసీ మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసీని ఆదివారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి కార్యకర్తను కాపాడుకుంటుందన్నారు. ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వం మన ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరిగౌడ్, రవి, కృష్ణమూర్తి, శివలింగం, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో గ్రామాల అభివృద్ధి

- నేటి బీజేపీ బహిరంగ సభకు ఈటల రాక
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నందా రెడ్డి





నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతోనే రాష్ట్రాలలో గ్రామాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని జిల్లా అధికార ప్రతినిధి నందా రెడ్డి అన్నారు. ఆదివారం మండల విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం భాజపా కనీస మద్దతు అమలు చేస్తుందని, రైతులకు రాయితీపై అందిస్తుందని, రాష్ట్రంలో ఎరువుల కొరతను తీర్చేందుకు రామగుండం ఎరువుల కర్మాగారాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని వివరించారు. ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను అమలు చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలను వివరించేందుకు సోమవారం భాజపా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మెదక్ పట్టణానికి వస్తున్నారని తెలిపారు. కార్యక్రమానికి నియోజక వర్గంలో ఉన్న భాజపా కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ అసెంబ్లీ విస్తారక్ సురేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఈర్ల రంజిత్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీ పాల్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కార్యదర్శి సిద్దిరాములు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు ఏగొండ ,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : మెదక్ పట్టణంలో సోమవారం మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ సభను నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ తెలిపారు. మాజీ మంత్రి ఈటెల రాజేందర్ హాజరుకానున్న ఈ సభకు మండల,బూత్ స్థాయి కార్యకర్తలు హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్లమెంట్, అసెంబ్లీ, మండల, బూత్‌ల వారీగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అసెంబ్లీ కన్వీనర్ మధుసూధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ, జిల్లా ప్రచార కార్యదర్శి శ్రీనివాస్, మండల ఇంచార్జ్ నవాత్ రాజేంద్రప్రసాద్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి, భూత్ అధ్యక్షులు ప్రశాంత్, ధర్మారెడ్డి, బీజేవైఎం ఐజె సెల్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

నజీర్ అకాల మరణం చాలా బాధాకరం

నవతెలంగాణ-తొగుట



దివంగత మాజీ ఎమ్మెల్యే రామలింగారెడ్డి వ్యక్తిగత సహాయకులుగా పనిచేసిన ఎండీ నజీర్ అకాల మరణం చాలా బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సొసైటీ చైర్మన్ కె.హరికృష్ణా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్యలతో కలిసి నజీర్ పార్థీవ దేహాన్ని దర్శించి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో కో అప్షన్ సభ్య లు ఎండీ కలీమోద్దీన్,నాయకులు గొడుగు ఐలయ్య, జహంగీర్, లక్ష్మన్ తదితరులు ఉన్నారు.

మీ పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆదుకుంటాం

నవ తెలంగాణ-సిద్దిపేట



18వ వార్డులోని కాచం జయలక్ష్మి అనారోగ్యంగా ఉన్నదని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని వారి పరిస్థితిని మంత్రి హరీశ్ రావు దృష్టికి తీసుకువెళ్లి ఆర్థిక సహాయం అదే విధంగా కృషి చేస్తానని 18వ వార్డు టిఆర్ఎస్ నాయకులు అడ్డగడ్ల శేఖర్ అన్నారు. మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సీఎం ఫండ్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు యూత్ అధ్యక్షుడు గొలుసుల హనుమంతు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోతే మల్లికార్జున్, అడ్డగడ్ల అంజి పాల్గొన్నారు.

పీఆర్సీ కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలి

నవ తెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏర్పాటు చేసిన మొదటి వేతన సవరణ సంఘం గడువు ముగిసినందున, ప్రభుత్వం వెంటనే రెండవ వేతన సవరణ సంఘం వేసి, ఐఆర్ ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక శిశు మందిర్‌లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వంగా చెబుతున్న తెలంగాణ ప్రభుత్వం కాలయాపన లేకుండా కమిటీ వేసి వేతన సవరణ చేయాలని కోరారు. మొదటి పీఆర్సీ సమయంలో కమిటీ వేసినప్పటికీ దాని నివేదిక వచ్చి వేతన సవరణ చేయడానికి దీర్ఘకాలం తీసుకుందన్నారు. దానివల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థికంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పీఆర్సీ కమిటీ వేయడంతో పాటు, వెంటనే ఐఆర్ ప్రకటిస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేలు జరుగుతుందని అన్నారు. కాలయాపన చేయడం మూలంగా మొదటి పీఆర్సీ బకాయలు, రెండవ పిఆర్సి ప్రారంభ కాలం నాటికి కూడా ప్రభుత్వం చెల్లించలేదన్నారు. ప్రభుత్వం కోర్టులో ఉన్న పదోన్నతులు బదిలీల అంశంలో చొరవ తీసుకొని పదోన్నతులు బదిలీలు చేపట్టే విధంగా కృషి చేయాలని కోరారు. బదిలీలు కోర్టు కేసుల మూలంగా సాధ్యం కానిపక్షంలో ఏ విధమైన వివాదం లేనటువంటి పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని కోరారు. వచ్చే మార్చి నుంచి పదవీ విరమణలు మొదలు అవుతున్నందున, అనేక మంది ఉపాధ్యాయులు ఏ విధమైన పదోన్నతులు లేకుండా పదవీ విరమణ చెందాల్సి వస్తుందన్నారు.



మూడు దశాబ్దాలకు పైబడి విద్యారంగానికి సేవ చేసిన ఉపాధ్యాయులు సంతోషంగా పదవీ విరమణ పొందేటట్లు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడిచినప్పటికీ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఇప్పటికి పారిశుద్ధ్య కార్మికులను నియమించకపోవడం, మౌలిక వసతులు కల్పించకపోవడం, పాఠ్య పుస్తకాలు పూర్తి స్థాయిలో పంపిణీ కాకపోవడం, యూనిఫాంలు అందకపోవడం లాంటి అనేక సమస్యలు సమస్యలుగానే మిగిలిపోయాయన్నారు. ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు మొలంకల శ్రీనివాస్, గడీల శ్రీకాంత్, జిల్లా కార్యదర్శులు కత్తుల రామ్ రెడ్డి, స్వామి గౌడ్, డివిజన్ కన్వీనర్ వీరేశం, హరి ప్రసాద్, జిల్లా బాధ్యులు, వివిధ మండల అధ్యక్ష, కార్యదర్శులు, మండల బాధ్యులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఆసరాగా మారిన సీఎంఆర్ఎఫ్

ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆసరాగా మారిందని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. మండలంలోని మునీగడప గ్రామానికి చెందిన సంతోష్ గత కొన్ని రోజులతో అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక నేతలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. చికిత్సను చేయించుకోవడానికి డబ్బులు లేనందున సీఎంఆర్ఎఫ్ అందించినట్లు ఆయన చెప్పారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు కృషితో నియోజకవర్గంలో ఆపద సంపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ మండల పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఎంపీటీసీ కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి కోరారు. ఆదివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 12 వార్డులో బీఆర్ఎస్ బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ, 43వ బూత్ అధ్యక్షుడిగా బట్టు చిన్న ఎల్లం, సోషల్ మీడియా అధ్యక్షుడిగా పర్స స్వామి, యూత్ అధ్యక్షుడుగా నాయిని యాదగిరి,బిసి అధ్యక్షుడిగా రెడ్డబోయిన మల్లేశం, రైతు అధ్యక్షుడిగా బట్టు బాలయ్య, మైనార్టీ అధ్యక్షుడిగా ఎండి.చాంద్ పాషా, మహిళాధ్యక్షురాలిగా మ్యాదరి అరుణ లను నియమించడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై గులాబీ జెండాను ఎగరేయాలని కోరారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండి రాజు, గన్నె భూమిరెడ్డి, బట్టు ఎల్లం, చందు పలువురున్నారు.

నియోజకవర్గ ప్రజలు కొమ్మూరిని ఎప్పుడో చీకొట్టారు

- ఆంధ్ర పాలకుల వద్ద తెలంగాణ ఉద్యమాన్ని తాకట్టు పెట్టిన ఘనుడు కొమ్మూరి

నవతెలంగాణ-చేర్యాల

మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని నియోజకవర్గ ప్రజలు ఎప్పుడో చీ కొట్టారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. చేర్యాల పట్టణంలోని రజకుల ఆరాధ్య దైవం మడేలయ్య ఆలయ ప్రాంగణం ఎదుట ఉన్న మత్తడి కాలువపై పైకప్పు వేసేందుకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తన సొంత నిధులు ఏసిఎఫ్ నుంచి రూ.20 లక్షలు కేటాయించి, పనులను ప్రారంభించారు. మడేలయ్య దేవాలయానికి వారం రోజులలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తామని, మున్సిపల్ పాలకవర్గం మడేలయ్య దేవాలయానికి సిసి రోడ్ నిర్మాణం కోసం అంచనా వ్యయం వివరాలు తెలిపితే వెంటనే సిసి రోడ్డు కూడా మంజూరు చేస్తానని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల మోకాళ్ళ దగ్గర తెలంగాణ ఉద్యమాన్ని తాకట్టు పెట్టిన ఘనుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అని, పూటకో పార్టీ రోజుకో కండువా వేసుకొని తిరిగే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని నియోజకవర్గ ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 30 వేల పైచిలుకు ఓట్లతో గెలిచిన నిన్ను నియోజకవర్గంలో ప్రజలు చీకొట్టి ఓడించారన్నారు. అలాంటి నువ్వు తనపై అసత్య ఆరోపణలు చేసినంతమాత్రాన నిన్ను ఎవరు నమ్మరన్నారు. త్వరలోనే ప్రజలు నీకు తగిన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. చేర్యాల పట్టణంలో దాదాపు 33 ఎకరాల వెంచర్ చేసి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన 3 ఎకరాల 30 గుంటల భూమిని కూడా మింగిన ఘనుడు ప్రతాప్ రెడ్డి అని అన్నారు. ఇప్పుడున్న పెట్రోల్ బంక్ భూమి కూడా చుంచనకోట గ్రామానికి చెందిన వెల్ది లింగయ్య అనే వ్యక్తి, చేర్యాల పట్టణానికి చెందిన తడక లక్ష్మణ్ అనే వ్యక్తులను బెదిరించి బంక్ నిర్మించిన స్థలాన్ని అక్రమంగా తీసుకున్నారన్నారు. త్వరలోనే విడతలవారీగా మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి బాగోతాలను బయటపెడతానన్నారు. తన బిడ్డ పట్టా భూమిని చేర్యాల పట్టణ ప్రజల కోసం ఇచ్చింది ఇదే భూమిని గతంలో పట్టణ ప్రజలు మీరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కొనుగోలు చేసి పట్టణ ప్రజలకు ఇవ్వాలని మీ ఇంటికి వచ్చి అడిగితే వారిని పట్టించుకోలేదన్నారు. తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క పాదయాత్ర జనగామ నియోజకవర్గంలో జరిగిన సమయంలో భట్టి విక్రమార్క నిన్ను దగ్గరికి కూడా రానీయలేదని, కనీసం నిన్ను గుర్తించలేదన్నారు. నువ్వు ఏ పార్టీలో ఉన్నావో ఇప్పటికైనా తెలుసుకో పూటకో పార్టీ మారతావు కాబట్టే భట్టి విక్రమార్క నిన్ను దగ్గరికి రానీయలేదన్నారు. రేపు నువ్వు ఏ పార్టీ నుంచి పోటీ చేస్తావో నీకే తెలియదని అలాంటి నువ్వు నా గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి శివ గారి అంజయ్య మున్సిపల్ చైర్ పర్సన్ అంకు గారి స్వరూప వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి సర్పంచుల పురం మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి ఆ వార్డు కౌన్సిలర్ ఆడెపు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



రజకుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-సిద్దిపేట



రజకుల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ అనునిత్యం కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు భూంపల్లి శ్రీహరి అన్నారు. కులవృత్తి చేసుకునే రజకులకు ఉచిత కరెంటు, లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కులవృత్తిపై బతికే రజకులకు మాత్రమే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులలో దోబీ సేవల టెండర్లు వేసుకునే అవకాశం కల్పించినందుకు జిల్లా కేంద్రంలోని లాల్ కమాన్ వద్ద సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అన్ని కులాలకు మంచి గుర్తింపు లభించిందన్నారు. రజకుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా లక్ష రూపాయల నగదు అందించడంతోపాటు, దోబీ టెండర్లకు రజకులకు మాత్రమే అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో ఆదివారం జరిగిన ఆషాడ మాస బోనాల ఉత్సవాల్లో ప్రముఖులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ భూమిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, టి రాజు, కల్వ శ్రీధర్ రావు, స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు బాలమణి శ్రీనివాస్ రెడ్డి, నేతి సంతోష్ కుమార్, పిన్ రెడ్డి ఎల్లారెడ్డి, నర్సింగారావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం

నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని తూప్రాన్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ నేత మహేందర్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, పశువర్ధక సంస్థ జిల్లా మాజీ చైర్మన్ జనార్ధన్ రెడ్డిలతో కలిసి చర్చించామన్నారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి నాయకత్వంలో పార్టీని బలోపేతం చేస్తామన్నారు.గజ్వేల్‌లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామన్నారు.

యువరాజు భట్ సేవలు మరువలేనివి



ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-వర్గల్ : జర్నలిస్టు వృత్తితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో నిరంతరం భాగస్వాములైన యువరాజ్ భట్ సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గౌరారంలోని వ్యవసాయ క్షేత్రంలో యువరాజు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. వివిధ రంగాలలో సేవలందించిన యువరాజు పేదల పక్షపాతిగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. నిరంతరం ప్రజా సమస్యలు ఎలుగెత్తి చూపుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేసిన యువరాజు నేటి తరం జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమన్నారు. డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, మాజీ ఎంపీపీ నిమ్మ రంగారెడ్డి యువరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, వర్గల్ జెడ్పిటిసి బాలు యాదవ్, నేతలు కర్ణాకర్ రెడ్డి, జుబేర్ పాషా, కనకయ్య, అచ్చం గారి భాస్కర్ జర్నలిస్టులు విజయరావ్ , కృష్ణ, పవన్ కుమార్, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు యువరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు .కళాకారుడు రమేష్ యువరాజును గుర్తుచేస్తూ పాట పాడటం అందరిని కంటతడి పెట్టించింది.

ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ కోసం దరఖాస్తు చేసుకోండి

నవ తెలంగాణ మిరుదొడ్డి



మెదక్ ఎంపీ, టీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా యువతకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ అందించనున్నారని చార్వాక కుమార్ తెలిపారు. ఆదివారం మిరుదొడ్డిలో ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రతి రోజు ఎంతో మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. యువతకు హెల్మెట్‌తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్రెడ్డి చేతుల మీదుగా అందజేస్తారని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గంలోని యువకులకు టు వీలర్, ఫోర్ వీలర్ ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ఉచితంగా హెల్మెట్ల పంపిణీకి ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ అవకాశాన్ని దుబ్బాక నియోజకవర్గ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 4 నుంచి 13వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు ఎంపి కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని కోరారు. దరఖాస్తుకు ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు, బర్త్ సర్టిఫికేట్ లేదా పదో తరగతి మెమో ఎంపీ కార్యాలయంలో అందజేయాలన్నారు.

నేడు ఉచిత కంటి శిబిరం

నవ తెలంగాణ మిరు దొడ్డి



ఎల్‌వీప్రసాద్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీన నిర్వహించనున్న కంటి ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య, సర్పంచ్ భాగ్యలక్ష్మి అన్నారు. ఆదివారం విలేకరు సమావేశంలో వారు మాట్లాడుతూ అక్బర్ పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామంలో వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి సిద్దిపేట ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. కంటి వెలుగులో చూసినపుడు ఆపరేషన్ అవసరమని నిర్ధారించిన వారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తారని తెలిపారు. ఆధార్ కార్డుతో పాటు మొబైల్ నెంబర్ ఇచ్చి పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎంపీపీ

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలంలోని జిల్లాల గడ్డ గ్రామంలో జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణం పనులను ఆదివారం ఎంపీపీ లకావత్ మానస సుభాష్ పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణం పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ సూచించారు. వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్య స్వరూప లింగయ్య నాయక్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో ముద్దపూర్ సర్పంచ్ మృతి

నవతెలంగాణ కొండపాక



కుకునూరుపల్లి మండలం ముద్దాపూర్ సర్పంచ్ తూమ్ ఉమ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. సర్పంచ్ మృతిపై పలువురు నాయకులు, అధికారులు సంతాపం తెలిపారు. సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, స్థానిక నాయకులు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ప్రజానిధులు ముద్దాపూర్‌లోని ఆమె నివాసంలో శ్రద్ధాంజలి ఘటించారు. ఉమ భర్త అంజిరెడ్డి జెడ్పిటిసి సభ్యుడిగా, కుకునూరుపల్లి సర్పంచ్‌గా పని చేశారు. ఆమె ప్రస్తుత సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. ముద్దాపూర్ సర్పంచ్ ఉమా మరణం పార్టీకి తీరని లోటని రైతు బంధు సమితి రాష్ట్ర సభ్యులు దేవి రవిందర్ అన్నారు. ముద్దాపూర్ సర్పంచ్ ఉమ అంత్యక్రియల్లో ప్రతాపరెడ్డి పాల్గొని పాడే మోసారు. ఉమ భర్త అంజిరెడ్డి కుమారుడు శ్రీకాంత్ రెడ్డిలను ఓదార్చి సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నూనె కుమార్, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్, సర్పంచు లు అమ్ముల రమేష్,బచ్చలి మహిపాల్, శ్రీనివాస్, సంజీవ రెడ్డి, నర్సింలు, పోల్కంపల్లి జయంతి నరేందర్, ఎంపీటీసీ లు ఆరుట్ల కనకయ్య, మంచాల కనక రాములు, నాయకులు తుమ్ మహేందర్,విరుపాక రమేష్ రెడ్డి, ఉపేందర్,రాజు,నాగరాజు,పల్లె బాబు, రిప్పల స్వామి,మల్లం ఐలయ్య తదితరులు సర్పంచ్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ



నవ తెలంగాణ - సిద్దిపేట

వాసవీ మిత్రుని సహకారంతో అన్నపూర్ణ పథకం కింద 10 మంది నిరుపేదలకు బియ్యం పంపిణీ చేసినట్లు వాసవీ క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమం లో తొడుపునూరి కృష్ణవేణి, అరవపల్లి హరికిరణ్, చకిలం రవి, కోశాధికారి తిమిశెట్టి విజయలక్ష్మి పాల్గొన్నారు.

పాత్రికేయుడి విగ్రహ ఆవిష్కరణ



నవతెలంగాణ మర్కుక్

జర్నలిస్టుగా పనిచేసిన గౌరారం గ్రామానికి చెందిన ఎర్రంరాజు యువరాజ్ బట్టు రెండోవ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన విగ్రహాన్ని కుటుంబ సభ్యులు ఆవిష్కరించారు. ఈ విగ్రహ ఆవిష్కరణకు బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య రైతు బందు సమితి మండల కో అర్డినేటర్ సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. యువరాజ్ జర్నలిస్టుగా ఎన్నో సేవలను అందించారని, వారి సేవలు మారువలేనివన్నారు. కార్యక్రమంలో డా.రాకేష్ కుమార్, సాయిని మహేష్ తదితరులున్నారు.

మానవత్వాన్ని చాటుకున్న రక్తదాతలు



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాల గ్రామ పాఠశాలలో బాకూరి అశోక్ ఆధ్వర్యంలో నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రంగదాం బాను రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి హాజరయ్యారు. నాగరాజు, రాజేందర్, రాకేష్, వేణు, నాగరాజు, రాజు, మధు, భరత్, మల్లేశం, రవి, నరేష్, రాజు, శ్రావణ్ తదితరులు పాల్గొని బ్లడ్ డొనేట్ చేశారు. బాకురి అశోక్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదన్నారు. మనం ఇచ్చే రక్తం వారి ప్రాణాలనే కాదు వారి కుటుంబాన్ని రక్షించిన వాళ్లమవుతామని తెలిపారు.

సమగ్రశిక్షలో కాంట్రాక్ట్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ - సిద్దిపేట

సమగ్ర శిక్షలో ఖాళీ కాంట్రాక్ట్ ఉద్యోగాల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎంఐఎస్ కో ఆర్డినటర్స్ 6 ఉద్యోగాలకు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ 3 ఉద్యోగాలకు, అసిస్టెంట్ ప్రోగ్రామర్ 1 ఉద్యోగానికి, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్ 13 ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 1:3 ప్రాతిపదికన 3న జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ధ్రువపత్రాల పరిశీలన ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు ఉంటుందని, అభ్యర్థులు సకాలం లో హాజరు కావాలని కోరారు.

త్వరలో గజ్వేల్‌కు సీఎం కేసీఆర్

- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ విస్తరణపై చర్చ

నవతెలంగాణ -గజ్వేల్



జులై మొదటి వారంలో గజ్వేల్‌కు సీఎం కేసీఆర్ రానున్నట్లు సమాచారం. గజ్వేల్ పట్టణంతో పాటు నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న వివిధ అభివృద్ధి పనులు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ విస్తరణపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్షించనున్నారు. నియోజకవర్గ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో పర్యటనకు ప్రాముఖ్యత సంతరించుకుంది. రెండో దఫా అధికారంలోకి వచ్చాక గజ్వేల్ నియోజకవర్గం కేంద్రానికి కేవలం ఒకే ఒక్కసారి వచ్చిన సీఎం మరోసారి రానున్నారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో నియోజకవర్గంపై సీఎం కేసీఆర్ ఫోకస్ పెట్టనున్నారు. మొదటి దఫాలో కార్యక ర్తలు, ప్రజాప్రతినిధులకు నిధులు రావడంతో కొంత జోష్ కనిపించింది. ఈ దఫా కరోనా కఠిన పరిస్థితులు, ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఏర్పడిన నేపథ్యంలో ఆశించిన స్థాయిలో నిధులు రాలేదు. దీంతో కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్లు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కార్యకర్తల్లో ప్రజాప్రతినిధులలో జోష్ నింపేందుకు ఈ పర్యటన ఉంటుందని స్థానిక నాయకులు అంటున్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటిస్తే పెండింగ్లో ఉన్న ఆయా సమస్యలు కొలిక్కి వచ్చే అవకాశాలున్నాయి. మల్లన్నసాగర్- కొండపోచమ్మ భూనిర్వాసితుల ప్యాకేజీలు, పరిహారం, ప్లాట్లు, ఇతరత్రా అంశాలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వ ఎంసీహెచ్ ఆసుపత్రి, కాటన్ మార్కెట్, కాల్వల భూసేకరణ, బస్టాండ్ల నిర్మాణం, మండలాల విభజన, గజ్వేల్-ప్రజ్ఞాపూర్, తూప్రాన్ పట్టణాల అభివృద్ధికి నిధులు, కోటమైసమ్మ రోడ్డు విస్తరణ అంశం కొలిక్కి వస్తుందని భావిస్తున్నారు. నియోజకవర్గానికి గృహలక్ష్మి పథకం కింద 10 వేల ఇళ్లను మంజూరు చేసే అవకాశాలు ఉన్నాయి. గజ్వేల్ పట్టణంలోని ఐఓసీ మైదానం లేదా సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో సమావేశం నిర్వహించనున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో మరిన్ని గ్రామాలు విలీనం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కింద కోల్పోయిన గ్రామాలను గజ్వేల్ లో ఆర్ అండ్ ఆర్ కాలనీ గ్రామం నిర్మించారు. ఈ గ్రామాలను విలీనం దశగా ఓటర్ నమోదు పూర్తయింది. మున్సిపాలిటీ ఇప్పటికీ 20 వార్డులు ఉండగా మరో 12 వరకు లేదా 15 వరకు పెరిగే అవకాశం ఉంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి స్థానిక ప్రజాప్రతినిధులు తీసుకుపోయే అవకాశం ఉంది.

ఆషాడ మాసంతోనే తెలంగాణ పండుగలు ప్రారంభం

సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ రోజా రాధాకృష్ణశర్మ

నవతెలంగాణ- గజ్వేల్



ఆషాడ మాస బోనాలు, తొలి ఏకాదశితో తెలంగాణలో పండుగ వాతావరణం ప్రారంభమవుతుందని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ రోజా రాధాకృష్ణశర్మ అన్నారు. ఆదివారం ఆషాడ మాసం ఉత్సవాల భాగంగా గజ్వేల్ పట్టణంలో బోనాల ఉత్సవాలు పాల్గొని బోనం ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ పండగలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక గుర్తింపు తెచ్చారని గుర్తు చేశారు, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ సంస్కృతికి తెలంగాణ పండగలకు పెద్దగా ప్రాధాన్యత ఉండేది కాదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సంస్కృతికి సంప్రదాయానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల తదితర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. తొలి ఏకాదశి దశతోనే తెలంగాణలో పండుగలు ప్రారంభమవుతాయని, ఉగాది వరకు వరుసగా పండుగలు నిర్వహించుకుంటామని తెలిపారు. మహిళలకు అత్యంత ప్రాధాన్యమైన తొలి ఏకాదశి బోనాలు ఆషాడ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. గజ్వేల్ ప్రాంతంలో మొదటగా ప్రారంభమై ఈ ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఆషాడం మాసం ముగిసే వరకు నిర్వహించుకుంటూ ఉన్నారు. మంత్రి హరీష్ రావు తెలంగాణ పండుగ లపై అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఘనంగా నిర్వహించుకున్నందుకు ప్రోత్సహిస్తారు అన్నారు. సిద్దిపేట జిల్లాలోని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు ఉండడం సిద్దిపేట జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వైస్ చైర్మన్ జాకీర్, కౌన్సిల్ సభ్యులు బాలమణి, భాగ్యలక్ష్మి, గోపాల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు రాజు, కొండపోచమ్మ డైరెక్టర్లు నిమ్మ రమేష్, గోలి సంతోష్ కుమార్, కౌన్సిల్ సభ్యులు ఉప్పల మెట్టయ్య, మార్కెట్ డైరెక్టర్ ప్రవీణ్, పార్టీ నాయకులు సమీర్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్, ఆలయ నిర్వాహకులు నందగోపాల్ శర్మ, కాల్వ శ్రీధర్ రావు, రాజేశం, బొగ్గుల సురేష్, నేతి సంతోష్, వినయ్ రెడ్డి, పాల రమేష్ గౌడ్, శంకరయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మానవాళికి దిక్సూచి బాబా సాహెబ్ అంబేద్కర్

మాల జేఏసీ రాష్ట్ర కో చైర్మన్ తుమ్మ శ్రీనివాస్

నవతెలంగాణ-మర్కుక్



భారతదేశంలో ప్రతి పౌరుడికి సర్వహక్కులు కల్పించిన మహోన్నతుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని మాల జేఏసీ రాష్ట్ర కో చైర్మన్ తుమ్మ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని కర్కపట్ల గ్రామంలో బ్యాగారి యాదగిరి, కటికల సత్యనారాయణ ఆధ్వర్యంలో మాల మహానాడు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామ మాల సంఘము అధ్యక్షునిగా పాల మహేందర్, ఉపాధ్యక్షుడిగా మన్నె గణేష్,ప్రధాన కార్యదర్శిగా గిరిమిల్ల స్వామి,కార్యదర్శిగా నీలగొండ బాబు, బ్యాగారి రాజు ఆర్గనైజేషన్ సెక్రటరీగా కటికల సత్యనారాయణ, మన్నె కృష్ణ, బ్యాగరి రవి, నిల్గొండ బాబు,బ్యాగరి బిక్షపతి, కమిటీ మెంబర్స్ గా బ్యాగరి పెంటయ్య,మన్నె మల్లేశం, నీరుడు కృష్ణస్వామి, మన్నె మల్లయ్య ,బ్యాగరి యాదగిరి, నీలకొండ యాదగిరి, మన్నే బాల నర్సయ్య, కటికల మల్లయ్య, నీలగొండ స్వామి, కటికల రాజు, కృష్ణస్వామి, నిరుడి రాజు, నీలకొండ బాబు, అదేవిధంగా మహిళా కమిటీ విభాగం నుండి మహిళ అధ్యక్షురాలుగా గిరిమిల్ల సత్యలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా పాలె మమత, ప్రధాన కార్యదర్శిగా మన్నే కవిత, కార్యదర్శిగా నిలగొండ మైసమ్మ కార్యదర్శిగా బ్యాగరి స్వప్నసహాయ కార్యదర్శిగా బాలమణి,కమిటీ మెంబర్స్ గా గిరిమల పద్మ ,మన్నె పద్మ బ్యాగరి భారతమ్మ బేగరి రాములమ్మ ,బ్యాగర సంగీత ,కటికల వెంకటమ్మ, బేగరి స్వప్న ,మన్నె శ్యామల, పాల దేవి, పాల యాదమ్మ తదితరులున్నారు.

సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ఆకాశాన్ని తాకుతున్న కూరగాయలు ధరలు

మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో

నవ తెలంగాణ - సిద్దిపేట



నిత్యావసర సరుకుల, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా లేదని మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన కూరగాయల ధరలను నిరసిస్తూ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపన్నులకు మేలు జరిగేలా వ్యవహరిస్తున్నారన్నారు. పేదలకు సౌకర్యాలు కల్పించడంలో ఈ ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. నిత్యావసర సరుకులతో పాటు కూరగాయలు ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలు ఏమీ తినే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సీఎం కేసీఆర్ రాష్ట్రలు పట్టుకొని తిరుగుతున్నారన్నారు. ప్రజలు ఇబ్బంది పడుతుంటే ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజలకు అండగా ఎల్లప్పుడూ ఉంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో నాయకులు దరిపల్లి చంద్రం, మార్క సతీష్ గౌడ్, అత్తు ఇమామ్, గియాజుద్దీన్, మధు, స్వప్న, రమా, రజిత, నర్సవ్వ లలిత, భాగ్యలక్ష్మి, సరోజినా, లక్ష్మీ, కమలమ్మ శ్యామల, రజిత పాల్గొన్నారు.

కక్షగట్టి నా మాటల్ని వక్రీకరించారు

సర్పంచ్ బాలమణి

నవ తెలంగాణ-దుబ్బాక



ఊరు బాగుకోసం అహర్నిశలు కృషి చేస్తామని, తమతో ఎవరు కలిసొచ్చినా స్వాగతిస్తామని బొప్పాపూర్ సర్పంచ్ బండమీది బాలమని మల్లయ్య అన్నారు. ఆదివారం వారి స్వగృహంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. బొప్పాపూర్ ఎల్లమ్మ గుడి నుండి ఆకారం - లచ్చపేట రోడ్డు వరకు ఎమ్మెల్యే రఘునందన్ రావు మట్టి రోడ్డు వేయించడం సంతోషమన్నారు. దీంతో తమ గ్రామస్తులకు దుబ్బాక వెళ్లేందుకు 3 కిలోమీటర్ల మేర దూరాభారం తగ్గుతుందని మాత్రమే అన్నానని చెప్పారు. దుబ్బాక నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే రఘునందన్‌రావు అభివృద్ధి చేస్తున్నాడని తాను చెప్పలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌తోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక సహకారంతో తమ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. అమాయకురాలినైన తనపై కొంతమంది బిజెపి కార్యకర్తలు కక్షగట్టారని, బీఆర్ఎస్ నుండి తనను దూరం చేయడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీలో తనకున్న గౌరవాన్ని తగ్గించేలా కొన్ని పత్రికల్లో తాను అనకున్నా అన్నట్లుగా తన మాటల్ని వక్రీకరిస్తూ వార్తలు రాశారని, దీంతో తీవ్రంగా మనస్థాపానికి గురైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తనపై తప్పుడు వార్తలు రాసిన వారిపై పోలీసు కేసు, పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు.

గ్రామదేవతల ఆలయాల అభివృద్ధికి కృషి

మంత్రి తన్నీరు హరీష్ రావు

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలోని ఉన్న గ్రామ దేవతల ఆలయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ఆదివారం ముదిరాజ్ రాష్ట్ర నాయకులు, హైకోర్టు అడ్వకేట్ కొట్టాల యాదగిరి ఆధ్వర్యంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. దీనిపై స్పందించిన మంత్రి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో గ్రామ దేవతల ఆలయాల అభివృద్ధి విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. ఇందులో భాగంగానే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గ్రామంలో పెద్దమ్మ ,నల్ల పోచమ్మ, మహంకాళిమ్మ (త్రిశక్తి) ఆలయానికి, ఫ్లోరింగ్, మూడు గర్భగుడులకు దాదాపు 4100 చదరపు ఫీట్లు సరిపడా గ్రానైట్, తూప్రాన్‌లోని శ్రీరాంనగర్‌లో నిర్మించబడుతున్న ముదిరాజ్ కులదైవం పెద్దమ్మ ఆలయానికి ఫ్లోరింగ్‌కు కావాల్సిన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రొట్టెల శ్రీనివాస్,కోశాధికారి శ్రీరామ్ కృష్ణ, ఉపాధ్యక్షుడు కదుల్ల దేవేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేశం,కార్యదర్శి బెదరమైన మల్లేశం, తూప్రాన్ కు చెందిన ముదిరాజ్ సంఘం



నాయకులు పాల్గొన్నారు.

యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్

నవతెలంగాణ-తొగుట



ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందించనున్నట్లు బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మాదాసు అరుణ్ కుమార్ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేని మండలంలోని యువతి యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధార్ కార్డు, రెండు ఫోటోలు, బర్త్ సర్టిఫికెట్, టెన్త్ క్లాస్ మెమోతో ఒక దరఖాస్తు రాసి తేదీ 4 నుంచి 13వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు దుబ్బాక బస్ డిపో దగ్గర ఎంపీ క్యాంపు కార్యాలయంలో అందజేయాలని అన్నారు. లైసెన్స్ ఫీజు మొత్తం కార్యాలయం నుంచి చెల్లిస్తారని తెలిపారు. ధ్రువీ కరణ పత్రాలను దుబ్బాకలోని ఎంపీ కార్యాలయంలో లేదా తొగుట పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న జిరాక్స్ సెంటర్ అందించాలని, వివరాలకు సెల్ 99899240639లో సంప్రదించాలని కోరారు.

హాస్టల్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

మంత్రికి విజ్ఞప్తి చేసిన నాయకులు

నవతెలంగాణ కొండపాక



కొండపాకలోని బాలుర హాస్టల్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని నాయకులు మంచాల కనక రాములు, ఆరుట్ల కనకయ్య ఆదివారం మంత్రి హరీష్ రావును కలిసి విజ్ఞప్తి చేశారు. 'కొండపాకలో గల బాలుర వసతి గృహం భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో అద్దె భవనంలో కొనసాగుతుంది. అందుకు నెలకు రూ.26 వేల చెల్లిస్తున్నారు. రెండు సంవత్సరాల నుంచి అద్దె డబ్బులు రావడంలేదని వాటిని ప్రభుత్వం నుంచి ఇప్పించాలి' అని కోరారు. అలాగే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

తండ్రి మృతి చెందడంతో పిల్లలకు సహకారం



నవతెలంగాణ-తొగుట

బండారుపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన లింగంపల్లి భూపాల్ కుటుంబానికి భరోసా కల్పిద్దామని ఎంపీటీసీ మష్టి సుమ లత కనకయ్య ఉప సర్పంచ్, మాస్తి రమేష్ సహా యార్ధం లింగంపల్లి, భూపాల్ శ్రీలత ఆ ముగ్గురు కూతుళ్లకు నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు పెన్నులు అందించారు. కార్యక్రమంలో మాసాన్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు బోయిన్ శ్రీనివాస్,బండా రుపల్లి ఉప సర్పంచ్ మాస్టి రమేష్,బిఆర్ఎస్ సీని యర్ నాయకుడు బడుగం పరమేశ్వర్,బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ కోలా శ్రీనివాస్, బీఆర్ఎస్వి అధ్యక్షుడు కోల కృష్ణమూర్తి, వార్డు మెంబర్ వెంకట స్వామి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోల శ్రీకాంత్ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో సర్టిఫికెట్ల పరిశీలన



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాలలో పాలీసెట్, ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం ఆదివారం సర్టిఫికేట్లను పరిశీలించినట్లు రాజగోపాల్ పేట ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ సూర్యనారాయణ తెలిపారు. నాలుగో రోజు రెండు విభాగాలకు 204 మంది హాజరయ్యారు. సోమవారం వరకు సర్టిఫికెట్ల పరిశీలన కొనసాగుతుందన్నారు. కౌన్సెలింగ్ హాజరయ్యే విద్యార్థులు కళాశాలలో చేరేందుకు ముందుగా ఆప్షన్లు పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో సారంగపాణి, నితిన్ పవార్, సంధ్యారాణి, శ్రీనివాస్, విజయ్ కుమార్, కవిత, వైదేయి, రాజమౌళి, జ్యోతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

బాలుడు అదృశ్యం

నవతెలంగాణ- కొండాపూర్



కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తమిళ అబ్బాయి తండాలో బాలుడు అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. ఏఎస్ఐ గౌసుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం వాడిత్య తరుణ్ (16) శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఇంట్లో నుంచి క్రికెట్ ఆడి వస్తానని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతని గురించి స్నేహితులకు బంధువుల ఇళ్లల్లో విచారించినా ఫలితం లేకపోయింది. దాంతో కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో బాలుడి తండ్రి వాడిత్య సూర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వాడిత్య తరుణ్ ఇంట్లో నుంచి బయలుదేరినప్పుడు బ్లూ కలర్ టీ షర్ట్, బ్లాక్ కలర్ షార్ట్ ధరించి ఉన్నాడని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ గౌసిద్దీన్ తెలిపారు.

అత్యాచారం కేసులో నిందితుడి అరెస్ట్

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

అత్యాచారం కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు ఏసీపీ దేవారెడ్డి, త్రీటౌన్‌సీఐ భానుప్రకాశ్ తెలిపారు. సిద్దిపేట అర్బన్ మండలం రంగాదంపల్లి గ్రామానికి చెందిన మల్లం శ్రీనివాస్ ఓ రాజకీయ పార్టీలో సోషల్ మీడియా కన్వీనర్‌గా పని చేస్తున్నాడని తెలిపారు. ఇన్స్టాగ్రామ్‌లో పరిచయం పెంచుకొని ఓ యువతిని ప్రేమ పేరుతో శారీరకంగా వాడుకొని మోసం చేసినట్లు దర్యాప్తులో తేలిందని తెలిపారు. రెండు మూడు సార్లు కలిసిన శ్రీనివాస్‌ను ఆమె కలిసి వివాహం చేసుకోవాలని కోరిందని తెలిపారు. పెళ్లి చేసుకోవడానికి అతను నిరాకరించడంతో ఆమె ఫిర్యాదు చేసిందని తెలిపారు. దీంతో నిందితుడిని కోర్టుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు.

మగ్దుంపూర్‌లో మహా జన సంపర్క్ అభియాన్

నవతెలంగాణ-నంగునూరు



బీజేపీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకుపోయే విధంగా మహా జన సంపర్క్ అభియాన్ కార్యక్రమం ఆదివారం నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. పేదలకు ఉచిత వ్యాక్సిన్, ఉచిత రేషన్ బియ్యం, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, రైతులకు యూరియా, ఎరువులపై సబ్సిడీ వంటి పథకాలను కేంద్ర ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. బిజెపి మండల అధ్యక్షులు బెదురు కుమారస్వామి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. తమిళనాడుకు చెందిన పార్టీ స్వల్పకాలిక ప్రచారక్‌లు సత్తివేలు, రమేష్ కన్నన్, హరిజ్ సింహ్మా, జిల్లా నాయకులు వాసర యాదమల్లు, బూత్ అధ్యక్షులు అచ్చిన రవి,మంత్రి కొమురయ్య, మయోజు రాజయ్య,బండి సతీష్,బొల్లు తిరుపతి,చిక్కుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.